జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :340 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 29 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా ప్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



2లో..

## ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు

రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ

అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు






2లో..

## బిజెపితో జగన్ అక్రమ పొత్తు

మైనార్టీలను మోసం చేస్తున్న బిజెపి, వైసిపి

పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు

# ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డు

**కుటుంబ వివరాలు..పథకాల నమోదు**

**అందరికీ లబ్ధి కలిగేలా**

**పథకాల రీ డిజైన్**

**అధికారులతో ఉన్నతస్థాయి**

**సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో ఏపీ ప్రభుత్వం పొందుపరచనుంది. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయనే అంశాన్ని క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే పథకాలను రీ-డిజైన్ చేసే అంశాన్ని పరిశీలిద్దామని సీఎం చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి కుటుంబాలు పెరగాలని వాటిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రభుత్వ పథకాల కోసం కార్డుల్లో ఫ్యామిలీలను విభజించుకుంటున్నారంటూ సీఎం వ్యాఖ్యానించారు. కుటుంబం ఉమ్మడిగా ఉన్న సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ కార్డులకు రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



2లో..

సికింద్రాబాద్-తిరుపతి
## వందేభారత్
20కి పెరగనున్న కోచ్‌ల సంఖ్య



2లో..

## విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన



2లో..

కాకతీయ
## పరిధిలో పరీక్షలు వాయిదా
డిగ్రీ, పిజి పరీక్షలు వాయిదా వేస్తూ ప్రకటన



2లో..

పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం కేంద్రం నుంచి తక్షణ సాయం పొందేలా చర్యలు వరద నష్టంపై వెంటనే నివేదికలు రూపొందించాలి ఏరియల్ సర్వే అనంతనరం మెదక్‌లో సమీక్షించిన సిఎం రేవంత్

# వరద బాధితులను ఆదుకుంటాం

గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం

ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి

కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే

అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు

వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే



## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలి

జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తెలంగాణ నిలవాలి క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో మనవైపే చూడాలి గ్రామస్థాయి నుంచి క్రీడాకారులకు తర్ఫీదు అన్ని రకాల వసతులు, బడ్జెట్ కేటాయింపులకు సిద్ధం తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశంలో సిఎం రేవంత్



2లో..

## 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

సిద్దిపేటలో భారీ వర్షంతో కాలనీల్లోకి నీరు

ముంపుప్రాంతాల్లో హరీష్ రావు పర్యటన

భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని, నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామని తెలియజేశారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం జరిగిందని, ప్రజలు కూడా సహకరించాలని నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు.

## వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

నష్టాలపై నివేదికలు వెంటనే అందచుయండి

సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన

రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు- ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు.



2లో..

## భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు

రోడ్లు దెబ్బతిన్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు

తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

అధికారులను ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి



2లో..

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చిన వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్ అండ్ బి పరిధిలోని 37డివిజన్లలో 794 చోట్ల సమస్యాత్మక రోడ్లు గుర్తించామని,అందులో 1039 కి.మీ రోడ్డు దెబ్బతిందని, 31 చోట్ల రోడ్డు తెగిపోతే వెంటనే 10 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేశామని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఆర్ అండ్ బి) మంత్రికి వివరించారు.

## సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్

**20కి పెరగనున్న కోచ్‌ల సంఖ్య**

హైదరాబాద్: వందేభారత్‌కు లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా ఏడు మార్గాల్లో నడిచే వందేభారత్ రైళ్ల కోచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. దీంతో కోచ్‌ల సంఖ్య 20కి పెరగనుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి మార్గాల్లో ప్రస్తుతం 16 కోచ్‌ల వందేభారత్ నడుస్తుండగా.. దీనిని 20 కోచ్‌లకు పెంచనున్నారు. మిగతా నాలుగు మార్గాల్లో ఎనిమిది కోచ్‌ల రైళ్లు నడుస్తుండగా.. వాటి స్థానంలో 16 కోచ్‌లు అందుబాటు-లోకి రానున్నాయి. ఈ ఏడు మార్గాల్లో కోచ్‌ల అప్‌గ్రేడ్‌తోపాటు- మరిన్ని 20 కోచ్‌ల వందేభారత్ రైళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు. కొత్తగా వచ్చే 16, 8 కోచ్‌ల రైళ్లను కొత్త మార్గాల్లో ఉపయోగిస్తామన్నారు.

సికింద్రాబాద్-తిరుపతి, మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి, మదురై-బెంగళూరు కంటోన్మెంట్, దేవ్‌గఢ్-వారణాసి, హవ్‌డా-రౌర్కెలా, ఇండోర్-నాగ్‌పుర్ మధ్య నడిచే వందేభారత్ రైళ్లలో ఎక్కువ కోచ్‌లు అందుబాటు-లో ఉండనున్నాయి.ప్రస్తుతం మూడు మార్గాల్లో 16 కోచ్‌లు, నాలుగు రూట్‌లలో ఎనిమిది కోచ్‌ల వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. 16 కోచ్‌ల రైలును 20 కోచ్‌లతో, ఎనిమిది కోచ్‌ల రైళ్ల స్థానంలో 16 కోచ్‌లకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు- రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రజా సంబంధాలు) దిలీప్ కుమార్ వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (జులై 31, 2025 నాటికి) వందేభారత్ రైళ్ల రద్దీ సమాచారాన్ని పరిగణనలోకి తీసుకొని వీటిని అందుబాటు-లో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

## విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

హైదరాబాద్:రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

## కాకతీయ పరిధిలో పరీక్షలు వాయిదా

**డిగ్రీ, పిజి పరీక్షలు వాయిదా వేస్తూ ప్రకటన**

వరంగల్: పలు జిల్లాల్లో ఇప్పటికే పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఆగస్టు 28, 29 తేదీల్లో జరగాల్సిన డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాజేందర్ ప్రకటించారు. వర్షాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, మిగిలిన పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన బీఎడ్, ఎంఎడ్ పరీక్షలు కూడా వాయిదా పడ్డాయి. వర్షాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. మిగతా పరీక్షలు యథావిధిగా జరుగుతాయని స్పష్టంచేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మోడల్ స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఆరు నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించినా, ఇంకా సుమారు 48,630 సీట్లు- ఖాళీగా ఉన్నట్లు- గుర్తించామని ఆయన వెల్లడించారు.

ఇంటర్ రెండో సంవత్సరం 13,256 సీట్లు-, ఇంటర్ ఫస్ట్ ఇయర్ 12,668 సీట్లు-, ఆరో తరగతి 7,543 సీట్లు-, ఏడో తరగతి 5,192 సీట్లు-, ఎనిమిదో తరగతి 3,936 సీట్లు-, తొమ్మిదో తరగతి 2,884 సీట్లు-, పదో తరగతి 3,151 సీట్లు- ఖాళీగా ఉన్నట్లు- వివరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేరుగా సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌ను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు.

## వర్ష నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి



హైదరాబాద్: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు- ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు.

ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు- జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటు-ంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

# వరద బాధితులను ఆదుకుంటాం



మెదక్: వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు సహాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. పరిహారానికి సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని ఫోన్‌లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు- వరదలపై మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేట ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుం దని హామీనిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు. కామారెడ్డిలో జరిగింది ప్రకృతి విపత్తని, వర్షాలు తగ్గగానే పంట నష్టాన్ని అంచనా వేసి అందరినీ ఆందుకుంటామని అన్నారు. నష్టంపై సీఎంకు నివేదిక ఇస్తామని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడ్రోజుల్లో రవాణా మెరుగుపరుస్తామని మంత్రి సీతక్క తెలిపారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలోనూ పర్యటించాల్సి ఉండగా.. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది.

# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలి



హైదరాబాద్: క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ- సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమపిల్లలు ఐటీ-రంగంలో ఉండాలనికోరుకుంటున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశంకల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, -ట్రైనర్‌లకుశిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళికరూపకల్పన, అమలుకు సబ్‌మిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలోముఖ్యమంత్రి రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతిఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా రంగం ప్రోత్సాహానికి గానూ గతంతో పోల్చితే 16రెట్లు-బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు- ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు-చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతనపరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలులేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడం తో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు-, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు- కల్పించామని సీఎం తెలిపారు. ఇప్పటివరకు ఉన్న క్రీడా పోటీల విధానాన్ని మార్చుతూ గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. శాసనసభనియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్ల మధ్య పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించి అంతిమంగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేస్తామన్నారు.. క్రీడా సామగ్రిపై ఉన్న పన్నుల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని... తమ స్థాయిలో అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలోఫిజియోథెరపీ, ఇతర క్రీడా సంబంధిత కోర్సులు ప్రవేశపెడతామని బోర్డు సభ్యులకు తెలియజేశారు. స్టేడియాలు పెద్ద సంఖ్యలో ఉన్నా తగిన సంఖ్యలో కోచ్‌లు లేరని, ఉన్న కోచ్‌లకుఅంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకుతగినట్లు శిక్షణ ఇప్పించాల్సి ఉందన్నారు. రానున్న మూడేళ్లలో మనం సాధించాల్సిన లక్ష్యాలపై బోర్డు తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు.

ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందిం చాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలోపాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతిక్రీడకుపల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ భింద్రా మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ఆధాని ఫౌండేషన్ శతాధానీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని... వ్యాయామ అక్షరాస్యత పై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని.. అప్పుడు మెరుగైన క్రీడాకారుల ఎంపిక సాధ్యమవుతుందన్నారు. హబ్ కో ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలోప్రారంభించాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ సామగ్రిపై పన్నుల భారం భారీగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హబ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ ప్రపంచ ప్రముఖ కంపెనీల సీఈవోలు ఈ ప్రాంతం నుంచే ఉన్నందున వారి సేవలను క్రీడాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. విశ్వ సముద్రఫౌండేషన్ చింతా శశిధర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి అవసరమైనసామగ్రిని పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచితే మరింత మెరుగైన ఫలితాలువస్తాయన్నారు. క్రీడా నిర్వాహకులు బియ్యాల పాపారావు మాట్లాడుతూ ఐఐటీ- ప్రొఫెసర్లు మాదిరి స్పోర్ట్స్ యూనివర్సిటీలో కోచ్‌లు ఉండాలన్నారు. ఫుట్ బాట్ టీ-మ్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భాటియా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో స్టేడియాలు, క్రీడా సామగ్రి అందుబాటు-లో ఉండే క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. ఇంగ్లాండ్‌లో ప్రతిఆటకు లీగ్స్ ఉంటాయని...అలాగే మన దగ్గర ప్రతిఆటకు లీగ్స్ ఉండాలన్నారు. ప్రముఖ క్రీడాకారుడు రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ మనకు ఉన్న స్టేడియాలనుమెరుగ్గావినియోగించుకోవాలని, వాటి నిర్వహణసక్రమంగాచేయాలన్నారు.

సమావేశంలో క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వప్రత్యేక ముఖ్య కార్యదర్శిజయేశ్రంజన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- ఛైర్మన్శివసేనా రెడ్డి, ఎండీ సోని బాల దేవి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన

**స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితి సమీక్ష**

**బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశం**



కామారెడ్డి: జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటు-ందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టు-గా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు-ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదుర్కునేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

## భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు

హైదరాబాద్: భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు పడ్డందున, రోడ్లు దెబ్బతిన్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించచారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులను అలెర్ట్ గా ఉండాలని ఆదేశించారు. గురువారం నాడు ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయి పరిస్థితులను ఆర్ అండ్ బి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల్లో పరిస్థితులపై సమీక్షించిన మంత్రి, కాజ్ వే లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కోతకు గురైన రోడ్ల వివరాలు అధికారులను అడిగితెలుసుకున్నారు. కామారెడ్డి, నిర్మల్ వద్ద వరద ప్రవాహానికి కఐ 44 పై రాకపోకలకు ఏర్పడిన అంతరాయం, ట్రాఫిక్ క్లియరెన్స్ పై మంత్రి ఆరా తీసి..

నేషనల్, స్టేట్ హైవేల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ సీజన్ లో అధిక వర్షాల వల్ల పాడైన రోడ్లు, కల్వర్టుల, ముఖ్యంగా ఇంకా రెడ్ అలెర్ట్ ఉన్న జిల్లాల రోడ్ల వివరాలు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రోడ్లు తెగిన చోట, కల్వర్టులు పొంగిపొర్లుతున్న చోట, వాగులు ఉధృతంగా ప్రవహించే మైనర్ బ్రిడ్జిల వద్ద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని, తెగిన రోడ్లు, కల్వర్టుల వద్ద వర్షాలు తగ్గుముఖం పట్టగానే తాత్కాలిక మరమ్మతులు చేపడతామన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాణ నష్టం జరగకుండా పోలీస్, ఎలక్ట్రిసిటీ-, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. డైన రోడ్లు, వంతెనలకు సంబంధించి శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆర్ అండ్ బి హెడ్ ఆఫీస్ లో కంట్రోల్ సెంటర్ కు వస్తున్న ఫిర్యాదులు, సమాచార వివరాలపై మంత్రి ఆరా తీయగా.. స్టేట్ రోడ్స్ సి.ఈ ఆధ్వర్యంలో షిఫ్టుకు నలుగురు చొప్పున 24 గంటలు మానిటరింగ్ చేస్తున్నట్లు- చెప్పారు. మంత్రి గత రివ్యూలో చెప్పిన ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 37 ఆర్ అండ్ బి డివిజన్ల నుండి వివరాలు సేకరణ చేస్తున్నామని, 24 గంటలు అలెర్ట్ గా ఉంటు-న్నామని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ మంత్రికి తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చిన వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్ అండ్ బి పరిధిలోని 37డివిజన్లలో 794 చోట్ల సమస్యాత్మక రోడ్లు గుర్తించామని,అందులో 1039 కి.మీ రోడ్డు దెబ్బతిందని, 31 చోట్ల రోడ్డు తెగిపోతే వెంటనే 10 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేశామని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఆర్ అండ్ బి) మంత్రికి వివరించారు. 356 చోట్లలో కాజ్ వే లు,కల్వర్టులు వరద ప్రవాహం ఉంటే అందులో 289 దారి మళ్లింపు చేసినట్లు- పేర్కొన్నారు. రాకపోకలకు ఇబ్బంది ఉన్న 305 ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన 236చోట్ల క్లియర్ చేశామని,మిగతా చోట్ల వేగంగా క్లియర్ చేస్తున్నామని అన్నారు. మొత్తంగా 206 చోట్ల సిడి వర్క్ దెబ్బతిన్నాయని, రోడ్లు, కాజ్ వే,మైనర్ బ్రిడ్జి లు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించాలని ప్రాథమికంగా గుర్తించినట్లు- పేర్కొన్నారు. తాత్కాలిక పునరుద్ధరణకు 53.76 కోట్లు- వరకు ఖర్చు అవుతుందని, శాశ్వత పునరుద్ధరణ కోసం 1157.46 కోట్లు- అవసరమవుతాయని అంచనా వేసినట్లు- పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు, క్షేత్ర స్థాయిలో చూపిన పని తీరును అభినందించిన మంత్రి, అలసత్వం వహించకుండా.. అదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.?? రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆర్ అండ్ బి ఇంజనీర్లు అధిక వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ఫీల్డ్ విజిట్ చేస్తూ..పరిస్థితులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని, ఏ రోజుకు ఆరోజు వివరాలు ఉదయం, సాయంత్రం తనకు రిపోర్ట్ చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

## ఉల్లి కొరత రాకుండా ముందే జాగ్రత్తలు

అమరావతి:ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని ముఖ్యమం÷-తరి చంద్రబాబు నాయుడు సూచించారు. కమ్యూనిటీ-హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. రైతుల నుంచి క్వింటాకు రూ.1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ- హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతో పాటు- ఆధునీకికరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు సీఎం చంద్రబాబు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు-పార్కులు, ఎంఎస్‌ఎంఈ పార్కులు ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రియల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

## బిజెపితో జగన్ అక్రమ పొత్తు

విజయవాడ: వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డిది బీజేపీతో అక్రమ పొత్తు అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ బీజేపీకి దత్తపుత్రుడని విమర్శించారు. గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏపీసీసీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా షర్మిల పాల్గొని మాట్లాడారు. సెక్యులర్ పార్టీ ముసుగులో మైనారిటీలను టీడీపీ, వైసీపీలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-ల ప్రయోజనాలు దెబ్బతీసే అన్ని బిల్లులకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ కొడుకు అయ్యి ఉండి ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్న బిల్లులకు జగన్ మద్దతు ఇవ్వడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలు మైనారిటీ-లను ఉద్ధరించింది శూన్యమని విమర్శించారు వైఎస్ షర్మిల.గత పదేళ్లుగా ఇచ్చిన ఒక్క హామీని కూడా మోదీ ప్రభుత్వం ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు మైనారిటీ-ల పట్ల ద్రోహులేనని విమర్శించారు. 45, 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ అని మోసం చేశారని షాకింగ్ కామెంట్స్ చేశారు షర్మిల. మతతత్వ బీజేపీ పాలనలో మైనార్టీలకు రక్షణ లేదని ఆరోపించారు. మైనారిటీ- హక్కుల పట్ల బీజేపీకి విలువ లేదని విమర్శించారు. హిందూ - ముస్లిం భాయి భాయి అనేది కాంగ్రెస్ సిద్ధాంతమని ఉద్ఘాటించారు. హిందూ - ముస్లిం, క్రిస్టియన్ మధ్య చిచ్చు పెట్టడం బీజేపీ సిద్ధాంతమని విమర్శించారు.

# వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి

**ఉదయం న్యూస్ వనపర్తి జిల్లా**



మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు వినాయక చవితి సందర్భంగా భక్తుల ఆహ్వానం మేరకు పలు వినాయక మండపాలు సందర్శించి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర దేవాలయం,పాత మార్కెట్(గంజ్) నిర్వాహకులు, సాదరంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విజయ గణపతి విఘ్నాలు తొలగించి విజయాలు కలిగించాలని,తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్వాహకులు భక్తి,ప్రబత్తులతో,ఐకమత్యంతో నిమజ్జనం వరకు తగుజాగ్రత్తలు తీసుకొని ప్రశాంతంగా పండుగ నిర్వహించుకోవాలని సూచించారు. మాజీ మంత్రి తోలి పిల్లలు,పెద్దలు,యువకులు పోటీపడి సెల్ఫీలు తీసుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, తిరుమల ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్, శేఖర్, సునీల్ వాల్మీకి, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, మంద రాము, అనుపటి రాము, మునికుమార్, రమేష్ ఉన్నఆరు. శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందం 33వార్డు మాజీ కౌన్సిలర్ అలేఖ్య తిరుమల్, కమిటీ సభ్యులు రాఘవేంద్య స్వామి, ఉందేకోటి కార్తిక్, నీరజ్, మల్లి కార్జున్, రాజు, సతీష్, అరుణ్, అర్జున్, చంటీ,29వ వార్డ్ లోని గణపతి ఆలయంలో ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉత్సవ్ కమిటీ సభ్యులు సత్యనఆరఆయణ రెడ్డి, మరం బాలిశ్వరయ్య, బండఆరు క్రిష్ణ, మఆరం బాలక్రిష్ణ, శ్రీనివాస్ రెడ్డి, రమణ, తిరుపతయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వంపై మరింత నమ్మకం

**రాయచోటి, ఆగస్టు 28: (ఉదయం ప్రతినిధి)**



రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అమలవుతున్న సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం మండలంలోస్వగ్రామం ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో పండుగను సైతం లెక్కచేయకుండా ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.అలాగే ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారురూ. 3.50 కోట్ల రూపాయల నిధులతో మున్సిపాలిటీ పరిధిలోని 36 రకాల సిమెంటు రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన మంత్రి మండిపల్లి. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి పనులకు వార్డ్ లలో సిమెంటు రోడ్లు మరియు డ్రైనేజీ 36 పనులకు గాను 3.50 లక్షల రూపాయల నిధులతో పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు కూడా పెద్దపీట వేస్తున్నామని రాబోయే రోజులలో రాయచోటి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి తీరుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు మరియు మున్సిపాలిటీ లో ఉండే టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు64 మంది బాధితులకు 71.24లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను అందించిన మంత్రి మండిపల్లి.రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితన క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులు వాళ్ల యొక్క ఆసుపత్రి ఖర్చులకు గాను ఎంతో ఖర్చు చేసి నీసహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరవుగా రాయచోటి నియోజకవర్గం నుండి 62 మంది లబ్ధిదారులకు 60.24 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు అందజేయడం జరిగింది. అలాగే ఇద్దరు %శ్రీశీష% బాధితులకు రూ. 11.00 లక్షలు చెక్కులు అందించడం జరిగింది.సామాన్య ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రిప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణమే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించిన మంత్రి మండిపల్లి.టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసి రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారుఇందులో భాగంగా టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారురూ. 30.00 లక్షల రూపాయల నిధులతో మాండవ్య నది మరమ్మతు పనికి భూమి పూజ చేసిన ప్రారంభించిన మంత్రి మండిపల్లి.కూటమి ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా వచ్చే రోజులలో తీర్చిదిద్దుతాంమున్సిపాలిటీ పరిధిలో మాసాపేట నందు గల మాండవ్య నది మరమ్మతు మరియు సుందరీకరణ పనులకు గాను రూ.30 లక్షల రూపాయల నిధులతో చేపట్టే పనికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మరియు అధికారులు, మాసాపేట, పాత రాయచోటి టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు..రాయచోటి మండలంలో ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులు



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 28 :**

బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో మరో ఉద్యమం చేయాలని సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. గురువారం పిడుగురాళ్ల పట్టణంలోని ఎస్ టి యు కార్యాలయం నందు వాపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వాము లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టినారని అప్పుడు స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు, తెలుగుదేశం పార్టీ పోరాటాలు చేసిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు అందరూ ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల వల్ల పేదలకు, చిరు వ్యాపారులకు, చిన్న చిన్న పరిశ్రమలకు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సర్దుబాటు చార్జీలతో ప్రజలపై 15 వేల కోట్ల భారం మోపారని, దీనిని ప్రభుత్వ భరించాలని అన్నారు. ఆదానితో కుదిరిన విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పిడుగురాళ్ల మండల కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా, పిడుగురాళ్ల మండలం సిపిఎం పార్టీ నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర్లు, దేవల్ల భూలక్ష్మి, ఎస్. వెంకటకృష్ణ, బి. కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బషీర్బాగ్ విద్యుత్ మృతవీరులకు సీపీఐ,సీపీఎం ఘన నివాళి..

**విద్యుత్ పోరాట అమరవీరుల ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ దినం.**

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఆగస్టు 28**



ప్రజలపై విద్యుత్ బాణాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి డిమాండ్ చేశారు. గురువారం 2000 సంవత్సరం ఆగస్టు 28 బషీర్బాగ్ లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో జరిగిన కాల్పులలో బాలస్వామి, సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిలు అమరులైన సందర్భంగా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బి.రవికుమార్ అధ్యక్షతన ప్రతిజ్ఞ దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష లు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 2022లో విద్యుత్ సంస్కరణలను అమలు చేసిందన్నారు.ఈ సంస్కరణల ఫలితంగా ప్రజలు, రైతులు, వ్యాపార వర్గాలు, ఉద్యోగులు అందరిపై విపరీతమైన విద్యుత్తు చార్జీలను పెంచుతూ ట్రూ అప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు వేయటానికి తీవ్రంగా ఖండించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అనేక రకాల మోయలేని భారాలను ప్రజలు భరించలేక ప్రభుత్వాలను నానా రకాల శాపనార్థాలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరలా స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు విద్యుత్ చార్జీలు పెరుగుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల వాగ్దానం సందర్భంగా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గతంలో సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోర్టులో కేసులు వేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు రద్దు చేయలేదని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యుత్ బారాలను ప్రజలపై వేయడంలో గత ప్రభుత్వము, కూటమి ప్రభుత్వము దొందు దొందే అని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలపై వేసిన విద్యుత్ భారాలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను తొలగించాలని, కొత్త స్మార్ట్ మీటర్లు ఇండ్లకు బిగించరాదని, ట్రూఅప్ చార్జీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలపై మరోసారి విద్యుత్ భారం తగ్గించకపోతే 2000 సంవత్సరంలో ఆగస్టు 28న ప్రజా పోరాటం తిరిగి ప్రారంభించాల్సిన పరిస్థితిని కూటమి ప్రభుత్వం పునరావృత్తం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల, ప్రజాసంఘాల నాయకులు వీరాంజి భాస్కర్ రఫీ భాష కోదండ రామంజి గోవిందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిచే అవార్డు అందుకున్న రమణారెడ్డికి సత్కారం...



ప్రభుత్వ మాజీ సలహాదారు నాగార్జున రెడ్డి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి సత్కారం మన**

తెలుగు తేజం ఆర్మీ నావికాదళంలో కోస్ట్ గార్డెన్ గా పనిచేస్తూ. ఆగస్టు 15 రాష్ట్రపతి ద్రౌపతి మురన్. గారి ద్వారా సిజిసి అవార్డు పొందిన పాలకొలను రమణారెడ్డి గారిని వారి స్వగ్రామం కొండపేటలో కలిసి వారికి వారి తల్లిదండ్రు లు పాలకొలను నారాయణరెడ్డి %ు% వీరమ్మ.. రమణారెడ్డి గార్లను ఘనంగా సన్మానించిన వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నావికా దళములు పనిచేస్తూ భారతదేశానికి చెందిన ఏడు మంది జాలర్లు ను పాకిస్తాన్ సైన్యం పట్టుకొని తీసుకొని పోతుంటే రమణారెడ్డి ప్రాణాలకు తెగించి భారత జాలర్లును వారి చెర నుండి విముక్తి చేసినందుకు రాష్ట్రపతి ద్రౌపది మురన్. గారు అవార్డు ప్రకటించడం మన తెలుగు వానిగా వైయస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం కొండపేట గ్రామంలో జన్మించడం మన ప్రాంత ప్రజలందరికీ గర్వకారణమని ఆయన అన్నారు కావున దేశం కోసం తన ప్రాణాలను తెగించి జాలర్లు ను కాపాడిన. పాలకొలను రమణారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారి కుటుంబానికి కుటుంబానికి అన్ని విధాల సహాయం చేయాలని పార్టీలకతీతంగా కుల మతాలతో అందరూ గుర్తించాలని సామాన్య బీద రైతు కుటుంబాల్లో జన్మించి . దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చిన మన తెలుగు తేజాన్ని గుర్తింపు తేవాలని పార్టీలకతీతంగా అందరూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అదేవిధంగా కృషి చేయాలని. అదే రమణారెడ్డి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగి ఉంటే అందరూ వచ్చి ఘనంగా వీడ్కోలు పలికే వారిని కానీ వారి తల్లిదండ్రు ల అదృశ్యం కొద్ది బ్రతికి బయటపడ్డారని. అదే ఉత్తరాది రాష్ట్రాల్లో పుట్టి ఇటువంటి సంఘటన జరిగి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం .కేంద్ర ప్రభుత్వం .కోట్ల రూపాయలు ఇచ్చి ఘనంగా సన్మానించే వారిని. మన ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్ కడప జిల్లా మారుమూల ప్రాంతంలో జన్మించినందువల్ల తగిన గుర్తింపు ఆదరణ లేదని నాగార్జున రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు యువకులు ఆ ప్రాంతానికి చెందిన వివిధ ప్రాంతాల్లోప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ఉపాధ్యాయులు ఇతర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వారు మరియు బంధువులు కూడా ఘనంగా సన్మానించడం జరిగింది.

# బ్రిడ్జి నిర్మాణం పనులు.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**

**లూజు మట్టితో సైడ్ ట్రాక్ నిర్మాణం.**

**బురదమయం అయినా సైడ్ ట్రాక్.**

**ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు.**





మండలంలోని రుద్రవరం ఎర్రగుడిదిన్నె గ్రామాల ప్రధాన రహదారిలో ఉన్న వాగుపై రూ 1 కోటి 46 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అంతరాయం లేకుండా వెళ్లేందుకు సైడ్ ట్రాక్ నాణ్యతగా ఏర్పాటు చేస్తారు. అయితే రుద్రవరం ఎర్రగుడుదిన్నె ప్రధాన రహదారిలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పనులు దగ్గర సంబంధిత కాంట్రాక్టర్లు సైడ్ ట్రాక్ ను లూజు మట్టితో ఏర్పాటు చేశారు. ప్రస్తుతము వర్షాలు కురుస్తుండడంతో లూజుమట్టి బురదమయం కావడంతో వాహనాలు దారులు ప్రయాణం చేసే సమయంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్న కంబలూరు, నుంచి సిరివెళ్ల వెళ్లే ప్రధాన రహదారి సరిగా లేకపోవడంతో నంద్యాలకు వెళ్లే ప్రయాణికులు వాహనదారులు రుద్రవరం నుంచి ఎర్రగుడిదిన్నె మీదుగా రోజు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ఈ వాహనదారులు బ్రిడ్జి దగ్గర ఏర్పాటు చేసిన సైడ్ ట్రాక్ బురదమయం కావడంతో ప్రయాణికులు వాహనదారులు మోటార్ సైకిల్ నుంచి కిందపడి గాయాల బారిన పడుతున్నారు. దీంతోఆయా గ్రామాల ప్రజలుఎన్నో ఇబ్బందులు గురవుతున్నారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు సైడ్ ట్రాక్ ను నాణ్యతగా నిర్మించి ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.



# గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కు ఘన సన్మానం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 28 :**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సమీపంలోని రాజుపాలెం మండలం కొండమోడు హైవేలో గల కె.ఎన్.ఆర్ విద్యా సంస్థలు, పి.ఎస్.ఆర్. డిగ్రీ కాలేజీ కొండమోడు నందు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు విదేశీ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి రావడం జరిగినది. కొండమోడు పి.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజ్ నందు ఆయనకు కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు అధ్యాపకులు మరియు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తో విద్యార్థులు కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్నటువంటి మార్పులు తల్లికి వందనము వంటి పథకముల వల్ల మేము చాలా లబ్ధి పొందుతున్నాము అని, మా తరపున కూటమి ప్రభుత్వ మంత్రి నారా లోకేష్ బాబు కి ధన్యవాదాలు తెలియజేయవలసిందిగా కోటీశ్వరావు కి విద్యార్థులు తెలియజేయడమైనది. అనంతరం కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు, మరియు అధ్యాపకులు గోనుగుంట్ల కోటేశ్వరావు ని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోను గుంట్ల కోటేశ్వరావు, చిన్ననాటి స్నేహితుడైన కోనేటి నరసింహారావు, మందలపు వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన పెండేకల్లు ఆర్.ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు

**నలుగురు పూర్వ విద్యార్థులకు వరించిన అదృష్టం.హర్షం వ్యక్తం చేసిన పెండేకల్ ఆర్.ఎస్ గ్రామ ప్రజలు.**



**తుగ్గలి:ఉదయం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా సంవత్సరాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీలో పల్లెటూరి ఆణిముత్యాలు ఒక్కసారిగా తలుక్కున మెరిసాయి.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో వారి పేర్లు కనబడడంతో అభ్యర్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్ ఆర్.ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మెగా డీఎస్సీ ఫలితాలలో సత్తాను చాటారు.ఒకేసారిగా పెండేకల్ ఆర్.ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న నలుగురు పూర్వ విద్యార్థులు ఎంపిక కావడం చాలా విశేషం.ఇందులో భగవంతు, తిమ్మక్క దంపతుల పుత్రుడు చిన్న హనుమంతు పెండేకల్ ఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుకొని మెగా డీఎస్సీ ఫలితాలలో ఎస్జిటి టీచర్ గా ఎంపికయ్యాడు.అదేవిధంగా రమేష్ బాబు,లక్ష్మీదేవి దంపతుల కుమారుడు కుమార్ పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని ఫిజికల్ డైరెక్టర్ గా ఎంపికయ్యాడు.అదేవిధంగా జలంధర్ నాయుడు సన్నాఫ్ కృష్ణుడు పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని ఫిజికల్ సైన్స్ టీచర్ గా ఎంపికయ్యాడు. అదేవిధంగా నేసే నరసన్న కుమారుడు నేసే రమేష్ పెండేకల్లు ఆర్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుకొని సోషల్ టీచర్ గా ఉద్యోగం సంపాదించాడు.ఒక్కసారిగా వీరికి ఉద్యోగాలు రావడంతో కుటుంబ సభ్యులు మరియు పెండేకల్లు ఆర్.ఎస్, రాంపల్లి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, చెక్కులను పంపిణీ చేయనున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**

29/8/25 శుక్రవారం వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి, వనపర్తి పట్టణం, మరియు వనపర్తి మండలం పెబ్బేరు, శ్రీరంగాపురం, గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాల కు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేయనున్నారు. ఉదయం 10 గంటలకు పెద్దమందడి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేయనున్నారు. ఉదయం 11 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంకు నూతన భవనాన్ని జిల్లా అధ్యక్షులు మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభిస్తారు. ఉదయం 11:30 గంటలకు వనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు వనపర్తి పట్టణం మరియు వనపర్తి మండలంకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు పెబ్బేరు మండల మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు గోపాల్పేట మండల కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయనున్నారు. కావున ఇట్టి కార్యక్రమానికి ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ పెద్దల తో పాటు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు, జిల్లా గ్రంథాలయాల అధ్యక్షులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ పట్టణ కౌన్సిలర్లు, ఆయా మండలాల , మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా సంఘం సభ్యురాలు, సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

## మండలంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించండి.

**దేవనకొండలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డికి ఏఐఎస్ఎఫ్,వైఎఫ్ వినతిపత్రం.**

**ఉదయం న్యూస్: దేవనకొండ ఆగస్టు 28**




మండల విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బి.రవికుమార్ లు విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రానికి వచ్చిన జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డికి మండల విద్యారంగ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ... మండల కేంద్రమైన దేవనకొండ జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ నందు వర్షం వస్తే విద్యార్థుల పరిస్థితి చాలా ఘోరంగా ఉందన్నారు. కావున సి.సి బెడ్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలన్నారు. అలాగే కస్తూర్బా గాంధీ పాఠశాలకు వెళ్లే రహదారి బురదమయం కావడంతో రాకపోకలు కొనసాగించడానికి తీవ్ర ఆటంకం కలిగిందన్నారు. అందుకని మెయిన్ రోడ్డు నుండి కస్తూర్బా గాంధీ పాఠశాలకు వరకు సి.సి రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నందు ప్రభుత్వ పాఠశాలలు వర్షం వస్తే నీళ్లు కారే పరిస్థితి దాపురించిందని పాతబడిన ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మతులు నిర్వహించాలన్నారు. అలాగే మండల కేంద్రంలో మూతపడిన ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని పున: ప్రారంభించాలని, మండల కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, మండల విద్యారంగ సమస్యలపై చిత్తశుద్ధితో జిల్లా పరిషత్ సమావేశాలలో మరియు స్టాండింగ్ కమిటీ సమావేశాలలో తీర్మానాలు చేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మండల విద్యారంగ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కృష్ణ, మనోజ్, రాజు, ఉపేంద్ర, బాలు, రంగన్న, రంగస్వామి, బలరాం, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలం పాట

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ సిద్దవటం రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ మెయిన్ రోడ్డు వినాకమయ్య స్వామి గుడి వద్ద కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపం వద్ద బుధవారం లడ్డు వేలంపాట కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది బింగి శెట్టి వెంకటేశ్వర్లు లడ్డు వేలం పాటలో 61 ,000 కి దక్కించుకోవడం జరిగినది...



## సప్తగిరి లేఔట్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు...

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**

తిరుపతిలో స్థానికంగా ఉన్న సప్తగిరి లేఔట్ లో వినాయక చవితి వేడుకలను 44వ వార్డు జనసేన అధ్యక్షులు సాయి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని శోభాయ మానంగా అలంకరించిన వినాయకుడికి సాయి యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి మండపానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తిరుపతి జనసేన ఇన్చార్జి కిరణ్ రాయల్ వినాయకుడికి తమ మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాయి యాదవ్ కార్యక్రమానికి విచ్చేసిన కిరణ్ రాయల్ను ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## కొనుగోలుచేసిన పొలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

రాజకీయ రంగుపులిమి లబ్ది పొందేందుకు కురువ మహాలక్ష్మి వ్యూహం. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిల ప్రియకు ఎలాంటి సంబంధం లేదు. దౌర్జన్యాలను ఎమ్మెల్యే సహించదు. శిరివెళ్ళ :-గ్రామంలో తాను కొనుగోలు చేసిన పొలాన్ని కబ్జా చేసేందుకు కురువ మహాలక్ష్మి కుట్ర చేస్తుందని శిరివెళ్ళ గ్రామానికి చెందిన ఉల్లి నాగేష్ ఆరోపించారు. నంద్యాల పట్టణంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ సిరివెళ్ళ గ్రామంలో 20 ఏళ్ళుగా వ్యవసాయం,వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాను అని అన్నారు. శిరివెళ్ళ గ్రామానికి చెందిన కురువ మహాలక్ష్మి,పక్కిరయ్య వద్ద అయిదు ఏళ్ళక్రితం 2 ఎకరాల 37 సెంట్ల పొలం కొనుగోలు చేశానన్నారు. కురువమహాలక్ష్మి కూతురు పెళ్ళికోసమని పొలం అమ్మిందని అన్నారు. పొలానికి సంబంధించి రిజిస్ట్రేషన్,పట్టాదారు పాస్ బుక్కులు ఉన్నాయని మీడియాకు చూపించారు. పొలం కొనుగోలు చేసినప్పటినుంచి అనుభవంలో ఉన్నానని అన్నారు. కురువ మహాలక్ష్మి వద్ద పొలాన్ని ఆయకపు రిజిస్టర్ చేసుకోలేదు కొనుగోలుచేశానని పేర్కొన్నారు. అప్పుకు వడ్డీ కట్టినట్లు చెప్పడం అంతా ఆపద్ధం అన్నారు. ఇందుకు సంబంధించి మహాలక్ష్మి వద్ద ఆధారాలు ఉంటే మీడియాకు చూపించాలని కోరారు. నేను కొనుగోలు చేసిన స్థలాన్ని కబ్జా చేయడానికి కుట్ర పన్నుతోందని ఆరోపించారు. రాజకీయ రంగు పులిమి లబ్ధిపొందేందుకు కురవ మహాలక్ష్మి వ్యూహం పన్నుతోందని అన్నారు. ఎమ్మెల్యే పేరుచెప్పి నేను ఎలాంటి దౌర్జన్యాలకు పాల్పడలేదన్నారు. ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు ఎలాంటిసంభంధం లేదని పేర్కొన్నారు. ఆళ్ళ గడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దౌర్జన్యాలను సహించదన్నారు. కురువ మహాలక్ష్మిపై నేను ఎలాంటి దౌర్జన్యాలు చేయకున్నా దాడి చేశారని ఆరోపిస్తూ నా పొలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. మూడురోజుల క్రితం పొలం వద్ద ఉన్న సురేంద్రపై కొడవలితో దాడిచేయడంతో మేము కేసుపెడతామని ముందే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి ఆసుపత్రిలో చేరి మేము దాడిచేశామనీ నాటకాలు ఆడుతోందన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీస్ స్టేషన్ లో జరిగిన విషయాన్ని చెప్పి పిర్యాదు చేశానని అన్నారు. నేను కొనుగోలు చేసిన పొలాన్ని అబ్రహం లీజుకు తీసుకున్నారని అన్నారు. రాజకీయ రంగు పులమకుండ నా పొలం వద్దకు కురువ మహాలక్ష్మి రాకుండా చూడాలని పోలీసులకు విగ్నేప్తి చేశారు. నన్ను కేసులో ఇరికించి పొలాన్ని కబ్జా చేయాలని చూస్తుందని అన్నారు. కురువ మహాలక్ష్మి ఆరోపించినట్టు ఎలాంటి స్టే లేదని ఉంటే మీడియాకు చూపించాలని కోరారు. శిరివెళ్ళలో కురువ మహాలక్ష్మి 15 మంది వద్ద అప్పుచేసి వారికి డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తుంటే వారు కోర్టును ఆశ్రయించిన విషయాన్ని చెప్పారు. పాత్రికేయులు అంటే నాకు గౌరవం ఉంది ఏదైనా ఆరోపణ చేసేటప్పుడు నా వివరణ అడిగితే జరిగిన విషయం చెప్పేవాడినని అన్నారు. జిల్లా పోలీస్ అధికారులు నాకు న్యాయం చేయాలని కోరారు. నేను కొనుగోలు చేసిన పొలంలోకి తప్ప ఇతరుల పొలం లోకి వెళ్లలేదన్నారు. కురువ మహాలక్ష్మి మా పై దాడి చేయకుండా,మా పొలం వద్దకు రాకుండా పోలీసులు న్యాయం చేయాలని కోరుతున్నాను.

## ఆళ్ళగడ్డ తాలూకా శిరివెళ్ళలో ఓ వడ్డీ వ్యాపారి టిడిపి నాయకుడు అరాచకం..!!

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేరు చెప్పి మహిళపై దాడి..!!

..మహిళా అని కూడా చూడకుండా నోటికొచ్చినట్లు భూతులు తిడుతూ పొత్తి కడుపుపై కాలితో తన్నడంతో తీవ్ర రక్త స్రావం..!!.పొలం విషయంలో తగాదా..మహాలక్ష్మి మర్మవయాలపై దాడి..!!నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం..!!.3 సం "ల క్రితం మహాలక్ష్మికి చెందిన 8.30 ఎకరాల విస్తీర్ణంలో,2.30 ఎకరాలను ఆయకపు రిజిస్టర్ చేసి,కొంత సొమ్ము వడ్డీకి తీసుకున్నట్లు తెలిపిన బాధిత మహిళ..!!.3 సం"లకు గాను 2 1/2 సం "పాటు వడ్డీ కడుతున్న కూడా ఇంకా 20 లక్షల అప్పు ఉందని వెంటనే తీర్చాలని దౌర్జన్యానికి పాల్పడిన వడ్డీ వ్యాపారి టిడిపి నాయకుడులేదంటే మొత్తం 8 ఎకరాలు మేమే స్వాధీనం చేసుకుంటామని మహాలక్ష్మిపై దాడి..!!.గతంలో కూడా పలుమార్లు దాడి చేయడంతో పెరాలసిస్ తో ఆసుపత్రి పాలైన మహాలక్ష్మి భర్త పకీరయ్య..!!. %ా+=ా% లో ఫైనాన్స్ వ్యాపారిపై జిల్లా పోలీస్ అధికారికి విన్నవించుకున్నా శిరివెళ్ళ పోలీసులు మాత్రం తమపై కర్కశంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేసిన బాధిత మహిళ..!!శిరివెళ్ల పోలీసులు ఆ వడ్డీ వ్యాపారికే వత్తాసు పలుకుతున్నారే గానీ తమపై కాస్తంతా కనికరం కూడా చూపడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేసిన బాధిత మహిళ..!!..గత 2 సం"ల క్రితమే కోర్టులో దాఖలు చేశామని,ఎవరే కూడా పొలంలోకి వెళ్లకూడదని కోర్టులో పరిష్కరించుకున్న తర్వాతనే పొలంలోకి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసిన ధిక్కరించిన వైనం..!!..కేవలం 2.30 ఎకరాలు మాత్రమే ఆయకం రిజిస్టర్ చేసి,డబ్బు తీసుకున్నాం..కానీ మిగతా 6 ఎకరాలు కూడా పొలం వేసుకోకూడదని మమ్మల్ని ఆపేస్తే ఎలా అప్పు తీర్చాలని ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు మహాలక్ష్మి..!!మేం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అనుచరులం మేం చెప్పిందే వేదం - మేం శాసించేదే శాసనం అంటూ మమ్మల్ని ఎవరు ఏం చెయ్యలేరంటూ దౌర్జన్యం చేస్తున్న వడ్డీ వ్యాపారి టిడిపి నాయకుడుమీ పేరు చెప్పి శిరివెళ్ళ మండలంలో మహిళలపై దాడులు,కబ్జాలు దౌర్జన్యాలు,అరాచకాలు చేస్తున్న ఆ వడ్డీ వ్యాపారి బారి నుంచి తమను కాపాడాలని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను వేడుకుంటున్న బాధిత మహిళ మహాలక్షి..!!..పోలీసులకు సైతం డబ్బులు విసిరేస్తాం..అంటూ ప్రగల్భాలు పలుకుతున్న వడ్డీ వ్యాపారి మరియు వారి అనుచరులపై జిల్లా ఉన్నతాధికారి (ఎస్పీ) చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు..!!..బాధితురాలు మహాలక్షి, వడ్డీ వ్యాపారి మరియు వారి అనుచరులు దాడి చేసినట్లు మీడియాకు వాయిస్ ఇస్తే,శిరివెళ్ళ పోలీసులు మాత్రం కేవలం ఉల్లి సురేంద్రపై కేసు నమోదు చేసి,సూత్రధారి - పాత్రధారి అయిన ఆ వడ్డీ వ్యాపారిపై కేసు నమోదు చేయకపోవడంలో ఆంతర్యం ఏంటని మండలంలో తీవ్ర చర్చనీయాంశం..!!


## నేతాజీ నగర్లో వేడుకగా వినాయక చవితి వేడుకలు




**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా :**

తిరుచానూరు పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్లో వెలసిన విజయ గణపతి ఆలయంలో బుదవారం వినాయక చవితి వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో బీజేపీ మహిళా నాయకురాలు యం. పుష్ప రెడ్డి నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక అలంకారం చేసి పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా స్వామి వారికి హెూమం, అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, పలు రాజకీయ పార్టీల నేతలు, స్థానికులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు స్వామి వారి తీర్థ, అన్న ప్రసాదాలు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ నిర్మాణం చేపట్టి ఎన్నో ఏళ్లు గడిచినా ప్రారంభానికి నోచుకోకపోవడంతో సనాతన హిందూ ధర్మ ప్రతినిధి పుష్ప,ముని రామ్ రెడ్డి దంపతులు చొరవచూపి వినాయక చవితి రోజున ఈ ఆలయాన్ని ప్రారంభించారు. దీంతో స్థానిక నేతాజీ నగర్ వాసులు సంతోషం వ్యక్త పరుస్తున్నారు. పలువురు పుష్ప, మునిరామి రెడ్డి దంతులను అభినందించారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే.



**ఉదయం న్యూస్ వనపర్తి**

పలు ఆరోగ్య సమస్యలతో హైదరాబాదులోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పలువురిని గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. తన వ్యక్తిగత వాహన చోదకుడు సంపత్ రెడ్డి తల్లి గత కొంతకాలంగా మెదడుకు సంబంధించిన సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఇందుకు సంబంధించి హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను గురువారం

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారువెల్టూరు కృష్ణారెడ్డి నీ. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి తన కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం బాధితుల్ని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వర్గాలకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , మణిగిళ్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల కొలువుదీరిన గణనాథులు

మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన వినాయక చవితి వేడుకలు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల అన్ని గ్రామాల యందు వాడవాడలా గణనాథులు కొలువుదీరారు. మండల వ్యాప్తంగా మూడు రోజులపాటు జరిగే వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి .వినాయక చవితి వేడుకలలో భాగంగా భక్తులు వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. పోలీస్ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు వినాయక మంటపాల వద్ద వచ్చి నిర్వాహకులకు పలు జాగ్రత్తలను, సూచనలను తెలియజేశారు. ప్రజలందరూ ఎలాంటి అల్లర్లు సృష్టించకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని పోలీసు అధికారులు తెలియజేశారు. వినాయక చవితి పండుగ రెండవ రోజున పలువురు భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక విగ్రహాల వద్ద చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు, యువకులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయ హెూమంలో పాల్గొన్న శీలం దంపతులు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ సమీపంలో వెలసిన శ్రీ అభయ విఘ్నేశ్వర స్వామి సన్నిధానం లో నేడు మృత్యుంజయ హెూమం నిర్వహించారు. ఈ హెూమం లో మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం వనజ గౌడ్ మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయ విఘ్నేశ్వర స్వామి వారికి విశేష పూజలు అందించారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, సుబ్బయ్య, రత్నమయ్య దంపతులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# వాడవాడలా వెలసి పూజలందుకుంటున్న గణనాథులు

## పెద్ద ఎత్తున తరలివచ్చి వినాయకుని పూజలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు

## మండపాల దగ్గర పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు

బద్వేలు ఉదయం ప్రతినిధి





వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా బద్వేలు నియోజకవర్గంలో ఏడు మండలాల్లో గ్రామ గ్రామాన గణనాథులను బుధవారం నెలకొల్పారు. విఘ్నాలను తొలగించే గణపయ్యలను ఏర్పాటుచేసిన ఆయా మండపాలలో ఉదయం నుండే పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాలలో గణేష్ ఉత్సవాలను పోటాపోటీగా ఏర్పాటు చేశారు అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అన్నిచోట్ల ఉదయం నుండే పెద్ద ఎత్తున పూజలు నిర్వహించడంతోపాటు ఆయా మండపాల దగ్గర ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజన కార్యక్రమాలను రాత్రికి అల్పాహారం పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి కాయ కర్పూరాలు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండడం జరుగుతుంది. వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు అన్న ప్రాంతాలలో గణనాథుని విగ్రహాన్ని నిలిపి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు స్వామివారికి ఐదు రకాల ప్రసాదాలను సమర్పించడం సమర్పించి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలను బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహిలతో స్వామి వారిని దర్శించుకునేందుకు కోసం స్థానికంగా ఉన్న మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీధి వీధికి ఓ బొజ్జ గణపయ్యను నిలిపి స్వామివారికి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా మండపాలు దగ్గర రాత్రికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినారు. కొన్ని మండపాల దగ్గర భజన కార్యక్రమాలను ఏర్పాటు చేయగా మరికొన్ని చోట్ల భరతనాట్యం కూచిపూడి మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుండగా మరికొన్ని చోట్ల డీజేలను ఏర్పాటు చేసి బోలో గణేష్ మహారాజ్కీ జై అంటూ జేజేలు పలుకుతూ జై గణేష్ జై జై గణేష్ గణపతి పప్పా మోరియా అంటూ ఆయా మండపాలు దగ్గర యువకులు కేరింతలు కొడుతూ తన భక్తి పరవశాన్ని ఎలుగెత్తి చాటుతున్నారు.

ఈ రకంగా ప్రతి మండపంలో ఒక్కోరకమైనటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి అటు ప్రజలను ఇటు భక్తులను యువకులు

ఆకట్టుకుంటున్నారు. బొజ్జ గణపయ్యను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామాలలో కూడా ఈ విధంగా గణనాథులను ఏర్పాటు చేసి ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రజలందరూ సేవలో నిమగ్నమై ఉన్నారని చెప్పటంలో ఎంత మాత్రమూ అతిశయోక్తి లేదు.



## టీడీపీపీ ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సెల్ ఇన్చార్జిగా శీలం అఖిల్ రావు ముదిరాజ్ - నియామక పత్రం అందజేసిన ద్రావిడ పార్టీ అధ్యక్షులు పూసాల శ్రీకాంతా చారి.

ఉదయం న్యూస్ వనపర్తి

తెలంగాణ ద్రావిడ ప్రజల పార్టీ (TDPP) అధ్యక్షులు పూసాల శ్రీకాంతా చారీ ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండలోని సుధానగర్ కు చెందిన శీలం అఖిల్ రావు ముదిరాజ్ ను బీసీ సెల్ ఇంచార్జిగా నియమించడం జరిగింది. ఈ మేరకు శీలం అఖిల్ రావుకి నియామక పత్రాన్ని పార్టీ అధ్యక్షులు పూసాల శ్రీకాంతా చారీ అందజేశారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన శీలం అఖిల్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ జాతి శ్రేయస్సు కోసం యువతకు ప్రాధాన్యతనిస్తున్న ద్రావిడ పార్టీని బలోపేతం చేసేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. 2028 ఎన్నికల వరకు ద్రావిడ పార్టీ తెలంగాణలో అతిపెద్ద ప్రాంతీయ పార్టీగా అవతరిస్తుందన్న ఆశాభావన్ని తాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బొల్లి సుభాష్ ముదిరాజ్, 38వ డివిజన్ పార్టీ ఇంచార్జ్ పూసాల ప్రణీత్ చారీ, 8వ డివిజన్ ఇంచార్జ్ తంగళ్ళపల్లి వినయ్ చారీ, సూరం రనీల్ గౌడ్, బండ్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా వెలసి పూజలందుకుంటున్న

## వరుణ్ హై స్కూల్ నందు వినాయక చవితి ఉత్సవాలు

## పెద్ద ఎత్తున తరలివచ్చి వినాయకుని పూజలో పాల్గొంటున్న మహిళలు

## మండపాల దగ్గర పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి







వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామ గ్రామాన గణనాథులను బుధవారం నెలకొల్పారు. విఘ్నాలను తొలగించే గణపయ్యలను ఏర్పాటుచేసిన ఆయా మండపాలలో ఉదయం నుండే పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గణేష్ ఉత్సవాలను పోటాపోటీగా ఏర్పాటు చేశారు అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అందులో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఒకబ్రహ్మంగారిమఠంలోనే సుమారు 10 విగ్రహాలకు పైగానే ఏర్పాటు చేసినారు అన్నిచోట్ల ఉదయం నుండే పెద్ద ఎత్తున పూజలు నిర్వహించడంతోపాటు ఆయా మండపాల దగ్గర ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజన కార్యక్రమాలను రాత్రికి అల్పాహారం పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. మండల కేంద్రంలో ఉన్న కొత్తూరు గ్రామంలో 22 అడుగుల ఎత్తు ఉన్న గణనాధుని ప్రతిమను ఏర్పాటు చేయడంతో ఇంతవరకు ఎప్పుడూ కూడా బ్రహ్మంగారిమఠంలో 13 అడుగుల ఎత్తు వరకు మాత్రం ఉన్న విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేసేవారు అయితే ఈ ఏడాది 22 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో కొత్తూరు రామాలయం దగ్గర ఉన్న ఆ బొజ్జ గణపయ్యను తిలకించేందుకు మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి కాయ కర్పూరాలు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండడం జరుగుతుంది. అదేవిధంగా స్థానికంగా ఉన్న వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కరస్పాండెంట్ వెలిచెర్ల వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు పాఠశాలలో గణనాథుని విగ్రహాన్ని నిలిపి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు స్వామివారికి ఐదు రకాల ప్రసాదాలను సమర్పించడం సమర్పించి పూజారి పవన్ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థుల చేత కూడా ఆ బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులకు కూడా అందజేయడం జరిగింది. అలాగే బ్రహ్మంగారి దేవాలయం ముందు 13 అడుగుల బొజ్జ గణపయ్యను ఏర్పాటు చేయడంతో పాటు బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహిలతో కార్యక్రమాలు ప్రారంభించారు ఈ గణనాథుని స్థానికంగా ఉన్న వీరభద్రయ్య ఆయన దంపతులు దాతలుగా నిలిచి విగ్రహాన్ని నిలిపారు. స్వామి వారిని దర్శించుకునేందుకు కోసం స్థానికంగా ఉన్న మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఐదు రోడ్ల కూడలిలో ఆ బొజ్జ గణపయ్యను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విధంగా ఒక బ్రహ్మంగారిమఠంలోనే వీధి వీధికి ఓ బొజ్జ గణపయ్యను నిలిపి స్వామివారికి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా మండపాలు దగ్గర రాత్రికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినారు. కొన్ని మండపాల దగ్గర భజన కార్యక్రమాలను ఏర్పాటు చేయగా మరికొన్ని చోట్ల భరతనాట్యం కూచిపూడి మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుండగా మరికొన్ని చోట్ల డీజేలను ఏర్పాటు చేసి బోలో గణేష్ మహారాజ్కీ జై అంటూ జేజేలు పలుకుతూ జై గణేష్ జై జై గణేష్ గణపతి పప్పా మోరియా అంటూ ఆయా మండపాలు దగ్గర యువకులు కేరింతలు కొడుతూ తన భక్తి పరవశాన్ని ఎలుగెత్తి చాటుతున్నారు. ఈ రకంగా ప్రతి మండపంలో ఒక్కోరకమైనటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి అటు ప్రజలను ఇటు భక్తులను యువకులు ఆకట్టుకుంటున్నారు. ఈ విధంగా బ్రహ్మంగారిమఠం మండలంలోని అచలానంద ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్యను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆశ్రమానికి దరిదాపుల్లో ఉన్న తోట్లపల్లె నర్సిరెడ్డి పల్లె గంగిరెడ్డి పల్లె ఆశ్రమం తదితర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో కూడా ఈ విధంగా గణనాథులను ఏర్పాటు చేసి ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రజలందరూ సేవలో నిమగ్నమై ఉన్నారని చెప్పటంలో ఎంత మాత్రమూ అతిశయోక్తి లేదు.

## మట్టి వినాయకుల పూజతోనే ప్రకృతికి దీవెనలు జిల్లా ఎస్పీ:

ఉదయం న్యూస్ వనపర్తి .



రావుల గిరిధర్ ఐపీఎస్., ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణి చేసిన ఎస్పీ: పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పర్యావరణ హితమై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను మాత్రమే నెలకొల్పి పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారవుతారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్లి కాలుష్య నియంత్రణ కొరకు వనపర్తి జిల్లా పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రజలకు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పండుగలు పర్వ దినాలు ప్రజలు ఆనందంగా తమ కుటుంబంతో గడపడానికి ఏర్పాటు చేసుకున్నవని ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరస్పరం ప్రేమ పూర్వకంగా జరుపుకోవాలనేది ప్రధానంగా వాటి ఉద్దేశమని పేర్కొన్నారు.

మన సమాజంలో కొన్ని పండుగలు ఇతరులకు ఇబ్బంది కలిగించడమే గాక పర్యావరణానికి కూడా విఘాతం కలిగిస్తున్నాయని అన్నారు. అలాంటి వాటిని ఆపకపోతే మనకే గాక రానున్న తరాలవారిపై కూడా దుష్ప్రభావం చూపుతుందని ఎస్పీ వివరించారు. రసాయనాలతో చేసిన విగ్రహాలు కాక మట్టి ప్రతిమలనే పూజించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వేషన్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, డిసిఆర్బి ఎస్సైలు, తిరుపతిరెడ్డి, బాలయ్య, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, వినోద్, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సురేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరుణ్ హై స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా వినాయకుని నిమజ్జనం ...

పాల్గొన్న ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠం లోని వరుణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు నెలకొల్పిన గణనాథుని గురువారం ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కలసి గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి లడ్డూ ప్రసాదాన్ని సమర్పించిన సందీప్ అనే ఉపాధ్యాయుడికి అందరి సమక్షంలో కరతాలా ధ్వనుల మధ్య లడ్డు ప్రసాదాన్ని అతనికి అందజేశారు. అనంతరం బోలో గణేష్ మహారాజ్ కి జై, జై గణేశా జై జై గణేశా గణపతి బప్పా మోరియా అంటూ జేజేలు పలుకుతూ పురవీధుల గుండా గణనాథుని ఉత్సవం ప్రారంభమైంది. ఈ ఉత్సవ వెంట డప్పు వాయిద్యాలు విద్యార్థిని విద్యార్థులు వాయిస్తూ ,బాణసంచా పేలుస్తూ జై గణేష్, జై జై గణేష్ ,అంటూ నినాదాలు చేస్తూ పురవీధుల గుండా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. ఆ విధంగా బ్రహ్మ సాగర్ వరకు ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మం సాగర్ లో బొజ్జ గణపయ్యను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు అందరూ కలిసి నిమజ్జన కార్యక్రమం చేశారు ఈ ఉత్సవ కార్యక్రమంలో విద్యార్థులు చేస్తున్న డప్పు వైద్యాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున స్థానికంగా ఉన్న ప్రజలందరూ రోడ్లపైకి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను అందుకుంటూ విద్యార్థులు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని అందరూ తిలకించి వారు కూడా డప్పు వాయిద్యాల్లో పాల్గొని వివిధ నృత్యాలు చేస్తూ ప్రజలను ఆకట్టుకోవడం మొత్తంగా మండలంలోని మొదటిసారి నిమజ్జనానికి వెళుతున్న బొజ్జ గణపయ్యను తిలకించేందుకు ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు పాఠశాల కరస్పాండెంట్ ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి ప్రధాన ఉపాధ్యాయుడు ప్రణయ్ కుమార్ ఉపాధ్యాయులు రామయ్య, బాలసుబ్బయ్య,ఓబుళపతి , రామచంద్రారెడ్డి, నాగార్జున, సందీప్, వీర కళ్యాణి, సౌజన్య, సుభాషిని తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బ్రహ్మ సాగర్ లో నిమజ్జనం చేసే ప్రాంతంలో భి.మఠం ఎస్ఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు పోలీసు వారు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేసి విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .

## ఓటర్ లిస్ట్ సరి చూసుకోండ.

ఉదయం న్యూస్ వనపర్తి జిల్లా



నూతనంగా రూపొందించి గ్రామపంచాయతీలలో నేడు ప్రదర్శించిన ఓటర్ లిస్టులో ఏవైనా పొరపాట్లు ఉంటే చూసి వెంటనే సరి చేసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారుపేరులో ఏమైనా పొరపాటున

ఇంటి పేరులో ఏమైనా పొరపాటున

ఆధార్ కార్డులో ఏదైనా పొరపాటు ఉన్న.

ఇంటి అడ్రస్ లో ఏదైనా పొరపాటు ఉన్నా స్థానికంగా ఉండే “బూత్ లెవెల్ అధికారి (BLO)’ సంప్రదించి సరి చేసుకోగలరు. అలాగే ఓటు హక్కు కలిగి ఉండి ఓటర్ లిస్టులో పేరు కనబడకపోయినా గ్రామము పేరు తప్పు ఒక ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యుల పేర్లు వేరే వేరే వార్డులలో నమోదైన సవరించుకోవడానికి. గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంప్రదించగలరుకొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేవారు. మీ సేవలో అప్లై చేసుకొని సంబంధిత మండల MRO కు ఇవ్వగలరు. మండలాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఈ ఓటర్ లిస్ట్ పై దృష్టి సారించి తప్పు ఒప్పులను వెంటనే సవరించుకోగలరు. నూతనంగా రూపొందించి గ్రామపంచాయతీలలో నేడు ప్రదర్శించిన ఓటర్ లిస్టులో ఏవైనా పొరపాట్లు ఉంటే చూసి వెంటనే సరి చేసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారుపేరులో ఏమైనా పొరపాటునఇంటి పేరులో ఏమైనా పొరపాటున. ఆధార్ కార్డులో ఏదైనా పొరపాటు ఉన్నఇంటి అడ్రస్ లో ఏదైనా పొరపాటు ఉన్నా స్థానికంగా ఉండే “బూత్ లెవెల్ అధికారి (BLO)” సంప్రదించి సరి చేసుకోగలరులిబి అలాగే ఓటు హక్కు కలిగి ఉండి ఓటర్ లిస్టులో పేరు కనబడకపోయినా గ్రామము పేరు తప్పు పడిన. ఒక ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యుల పేర్లు వేరే వేరే వార్డులలో నమోదైన సవరించుకోవడానికిగ్రామ పంచాయతీ కార్యదర్శులు సంప్రదించగలరుకొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేవారు. మీ సేవలో అప్లై చేసుకొని సంబంధిత మండల MRO కు ఇవ్వగలరులిబిమండలాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఈ ఓటర్ లిస్ట్ పై దృష్టి సారించి తప్పు ఒప్పులను వెంటనే సవరించుకోగలరు.



## ఆపరేషన్ సిందూర్ గణపతి

హైదరాబాద్: గణేష్ నవరాత్రి ఉత్సవాలకు హైదరాబాద్ ముస్తాబైంది. వివిధ రూపాల్లో దర్శనం ఇవ్వడానికి గణనాథులు కొలువుదీరనున్నారు. ఇందులో భాగంగా ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో ఓ వెరైటీ వినాయకుడు త్వరలోనే భక్తులకు దర్శనం ఇవ్వడానికి సిద్ధమయ్యాడు. భారత సైన్యానికి నివాళులర్పించే అద్భుతమైన ప్రదర్శనతో హైదరాబాద్ గణేష్ చతుర్థికి సిద్ధమైంది. ఇందులో భాగంగా ఉప్పుగూడలోని శ్రీ మల్లికార్జున్ నగర్ యువజన సంక్షేమ సంఘం ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో ప్రత్యేకంగా రూపొందించిన గణేష్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. స్థానిక కళాకారులు దాదాపు 6 లక్షల రూపాయల ఖర్చుతో తయారు చేసిన ఈ విగ్రహం సాయుధ దళాల బలాన్ని ప్రతిబింబిస్తుంది. ఇందులో బ్రహ్మోస్ క్షిపణులు, -400 మిస్సైల్స్, సైన్యం నేపథ్య నిర్మాణాల నమూనాలు భక్తులను ఆకట్టుకోనున్నాయి. దేశాన్ని కాపాడిన సైనికుల ధైర్యసాహసాలు, త్యాగాలను గుర్తు చేస్తూ ఈ థీమ్‌ను ఎంచుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## సోమశిల చూపిస్తానంటూ తీసుకెళ్లి భార్యను కాల్చేసిన భర్త..!

నాగర్ కర్నూల్: జిల్లాలో దారుణం వెలుగులోకి వచ్చింది. ఓ కిరాతకుడు కట్టుకున్న భార్యను దారుణంగా హతమార్చాడు. సోమశిల చూపిస్తానని నమ్మించి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి హత్య చేశాడు. ఆపై పెట్రోల్ పోసి కాల్చివేశాడు. బాధితురాలు కనిపించకపోవడంతో ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు భర్తను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు.

అక్రమ సంబంధాలు, అనుమానాలు, మనస్పర్థలతో భార్యాభర్తల మధ్య చోటు చేసుకుంటున్న ఘర్షణలు చివరకు ప్రాణాలు తీసేదాకా వెళ్తున్నాయి. హైదరాబాద్ బోడుప్పల్‌లో భార్యపై అనుమానంతో కట్టుకున్న భర్తే కాలయముడిగా మారి ముక్కలు ముక్కలు చేసి మూసీ నదిలో విసిరేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఐదు నెలల గర్భిణీ అని చూడకుండా భర్త మహేందర్ రెడ్డి దారుణానికి ఒడిగట్టాడు. ఈ ఘటన మరవక ముందే తాజా.. మరో దారుణం వెలుగులోకి వచ్చింది. సోమశిల చూపిస్తానంటూ భార్యను నమ్మించి తీసుకెళ్లిన ఓ భర్త.. నిర్మానుష్య అటవీ ప్రాంతంలో ఆమెను చంపి, ఆపై పెట్రోల్ పోసి కాల్చేశాడు. ఈ దారుణం నాగర్ కర్నూల్‌లో వెలుగు చూసింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం కొత్త రాయవరం గ్రామానికి చెందిన శ్రీశైలం మహబూబ్ నగర్‌కు చెందిన శ్రావణిని పదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారికి ఒక బాబు, ఒక పాప సంతానం. కొంతకాలం వారి వైవాహిక జీవితం సవ్యంగానే సాగినా.. ఇటీవల ఇద్దరి మధ్య తీవ్ర మనస్పర్థలు వచ్చాయి. దీంతో శ్రావణి తన పిల్లలతో కలిసి మహబూబ్ నగర్‌లోని పుట్టింటికి వెళ్లి ఉంటోంది. ఈ నెల 21న భర్త శ్రీశైలం మహబూబ్ నగర్ వెళ్లి శ్రావణిని కలిశాడు. సోమశిల పుణ్యక్షేత్రానికి వెళ్దామని మాయమాటలు చెప్పి ఆమెను తన బైక్‌పై తీసుకెళ్లాడు. మార్గమధ్యలో శ్రీశైలం ఆమెను పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ మారేడు మాన్ దీన్నే అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లాడు. అప్పటికే తన భార్యను హత్య చేయాలని నిర్ణయించుకున్న శ్రీశైలం.. అక్కడే ఆమెను దారుణంగా హత్య చేశాడు. ఎవరూ గుర్తుపట్టకుండా ఉండటానికి ఆమె శరీరాన్ని పెట్రోల్ పోసి కాల్చివేశాడు. ఆ తర్వాత ఏమీ తెలియనట్లుగా ఇంటికి తిరిగి వెళ్లిపోయాడు.



శ్రీశైలంతో వెళ్లిన తన కుమార్తె ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన శ్రావణి తండ్రి మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వెంటనే శ్రీశైలంను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. మొదట కుంటిసాకులు చెప్పిన శ్రీశైలం.. పోలీసుల గట్టి విచారించటంతో నేరాన్ని అంగీకరించాడు. శ్రావణి తండ్రి ఫిర్యాదు ఆధారంగా మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది.

## నిరుద్యోగులకు తీపి కబురు.. కొత్త ఉద్యోగాల భర్తీ..

తెలంగాణ: ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఖాళీల గుర్తింపు, ఉద్యోగాల హేతుబద్ధీకరణపై ఒక ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోంది. శాఖల వారీగా అవసరమైన ఉద్యోగాలు, నూతన పోస్టుల సృష్టిపై నివేదిక ఇవ్వనుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించనుంది. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు అవసరం, ఎక్కడ ఖాళీలు ఉన్నాయి, మరియు ఏ పోస్టులు సృష్టించాలి అనే విషయాలను గుర్తించడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ముమ్మరంగా పనిచేస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థలు, అన్ని ప్రభుత్వ శాఖలను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది.తెలంగాణ మాజీ సీఎస్, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ శాంతి కుమారి అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీ ఇప్పటికే వ్యవసాయం, పశుసంవర్ధకం, అటవీ, బీసీ సంక్షేమ శాఖల్లో అధ్యయనం పూర్తి చేసింది. ఆర్థిక శాఖ నుంచి అందిన వివరాల ఆధారంగా ప్రతి శాఖలోని ఉద్యోగుల సంఖ్య, ఖాళీల వివరాలను కమిటీ విశ్లేషిస్తోంది. ఈ కమిటీ కేవలం ఖాళీలను గుర్తించడమే కాకుండా ఉద్యోగాల హేతుబద్ధీకరణపైనా దృష్టి పెడుతోంది. కొన్ని శాఖల్లో అవసరానికి మించి ఉద్యోగులు ఉండటం, మరికొన్ని శాఖల్లో పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండటం వంటి సమస్యలను కమిటీ పరిశీలిస్తోంది. గతంలో రాజకీయ ఒత్తిళ్ల వల్ల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమితులైన పెద్ద సంఖ్యలో ఉన్న ఉద్యోగులను అక్కడే కొనసాగించాలా లేక ఇతర అవసరమైన శాఖలకు మార్చాలా అనే అంశంపై కూడా ఈ కమిటీ నివేదిక ఇవ్వనుంది.



మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా పాత తరం ఉద్యోగాల అవసరంపై కూడా కమిటీ చర్చిస్తోంది. కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో కొన్ని శాఖల్లో పనులు తగ్గాయి. అలాంటి సందర్భాల్లో పాత ఉద్యోగాలను కొనసాగించకుండా, అవసరమైన కొత్త క్యాడర్‌లోకి మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఉదాహరణకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో ఐదు దశాబ్దాల క్రితం డీజిల్ మెకానిక్ కోర్సుల కోసం నియమించిన అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ పోస్టులను ఇప్పుడు భర్తీ చేయడం అవసరమా? లేదా విద్యుత్ వాహనాల టెక్నాలజీకి అనుగుణంగా కొత్త పోస్టులను సృష్టించాలా? అని కమిటీ ఆలోచిస్తోంది.

ఇలా ప్రతి శాఖలోనూ పరిస్థితులను అధ్యయనం చేసి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం భవిష్యత్తులో కొత్త ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించనుంది.

## 3 ప్రతిపాదనలతో ప్రాథమిక రూట్‌మ్యాప్..!

హైదరాబాద్: హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు ప్రారంభంపై సందిగ్ధత నెలకొంది. రెండు రాష్ట్రాల్లో రహదారి ఎక్కడ మొదలవుతుందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. త్వరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు సమావేశమై దీనిపై ఒక నిర్ణయం తీసుకోనున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ వే పూర్తయితే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ సమయం తగ్గడంతో పాటు వాణిజ్యపరంగా కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

హైదరాబాద్-అమరావతి మధ్య ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు గందరగోళంలో పడింది. ఈ ప్రతిష్ఠాత్మక రహదారి మార్గానికి (అలైన్‌మెంట్) సంబంధించిన కసరత్తు కొనసాగుతున్నప్పటికీ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రోడ్డు ఎక్కడ మొదలుపెట్టాలి, ఎక్కడ అనుసంధానించాలి అనే కీలకమైన ఎంట్రీ పాయింట్లు ఇంకా ఖరారు కాలేదు. ఈ పాయింట్లు తేలితేనే దీనికి సమాంతరంగా నిర్మించాలనుకుంటున్న హై-స్పీడ్ రైలు మార్గానికి కూడా గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు త్వరలోనే ఒక కీలక సమావేశం నిర్వహించనున్నారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలోనే ఇరు రాష్ట్రాల్లోని ఎంట్రీ పాయింట్లు, మొత్తం మార్గంపై ఒక స్పష్టమైన



నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల మధ్య జరగనున్న ఈ సమావేశం తర్వాతే ఎక్స్‌ప్రెస్ వే పూర్తి స్వరూపం, అలైన్‌మెంట్ ఖరారు అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలోని రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల మీదుగా మూడు రకాల ప్రాథమిక రూట్ మ్యాప్‌లను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ మ్యాప్‌లను సీఎంలు ఆమోదిస్తే, ఆ వివరాలను కేంద్రానికి సమర్పిస్తారు. ఆ తర్వాతే సమగ్ర ప్రాజెక్టు నివేదిక పనులు ప్రారంభమవుతాయి. విభజన చట్టం ప్రకారం హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతి వరకు విస్తరించి, దీనిని హై-స్పీడ్ కారిడార్‌గా అభివృద్ధి చేయాలని కోరుతోంది. అంతేకాకుండా, ఇక్కడ డ్రైపోర్ట్ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు కొత్త రైలు మార్గాన్ని కూడా మంజూరు చేయాలని కేంద్రాన్ని అభ్యర్థించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ రహదారిని మంజూరు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, ప్రతిపాదిత మార్గం వివరాలను సమర్పించాలని సూచించారు. ఈ రహదారి పూర్తయితే పొరుగు రాష్ట్రాలకు ప్రయాణ సమయం తగ్గడంతో పాటు, ఎగుమతులు, దిగుమతులకు కూడా ఇది అత్యంత కీలకం కానుంది. తెలంగాణ పరిధిలో ఈ గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు ఎంట్రీ పాయింట్ ఎక్కడ ఉండాలనే దానిపై స్పష్టత లేదు. హైదరాబాద్‌కు ఇప్పటికే ఔటర్ రింగ్ రోడ్ ఉండగా.. దీనికి సమాంతరంగా రీజినల్ రింగ్ రోడ్ కూడా రానుంది. ఈ నేపథ్యంలో, ఎక్స్‌ప్రెస్ వే ఎంట్రీ పాయింట్‌ను నుంచి ఇవ్వాలా లేక అనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ నుంచి అయితే ఫ్యూచర్‌సిటీకి దగ్గరగా ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే, ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంపై కేంద్రం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ అంశాలన్నీ తేలితేనే ప్రాజెక్టు పనులు వేగవంతం అవుతాయి.

## మొండెం మాయం చేయలేక..!

వికారాబాద్: గర్భవతి అయిన భార్యను హత్య చేసి ముక్కలు చేసి మూసీలో పారేసిన భర్త కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. హైదరాబాద్ శివారు మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటు చేసుకోగా.. భర్త మహేందర్ రెడ్డి ప్లాన్ ప్రకారమే గర్భిణి అయిన భార్య స్వాతిని హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం..మహేందర్ రెడ్డి (27), స్వాతి (21) పక్కపక్క ఇళ్లల్లో ఉంటూ ప్రేమించుకున్నారు. కులాలు వేరు కావటంతో పెద్దలు అంగీకరించకలేదు. దీంతో గతేడాది జనవరిలో ఆర్యసమాజ్‌లో పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత కుటుంబ సభ్యుల మధ్య రాజీ కుదిరి మరోసారి పెళ్లి చేసుకుని బోడుప్పల్‌లోని బాలాజీనగర్‌లో కాపురం పెట్టారు. పెళ్లైన కొన్ని నెలలకే దంపతుల మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. మహేందర్ రెడ్డి ర్యాపిడో డ్రైవర్‌గా, స్వాతి టెలికాలర్‌గా పనిచేస్తున్నారు.

పెళ్లైన రెండు నెలలకే స్వాతి గర్భం దాల్చగా.. మహేందర్ రెడ్డి బలవంతంగా అబార్షన్ చేయించాడు. ఆ తర్వాత కూడా వేధింపులు కొనసాగడంతో స్వాతి వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌లో గృహ హింస కేసు పెట్టింది. పెద్దల సమక్షంలో రాజీ కుదిరినా.. మహేందర్ రెడ్డి తన కోపాన్ని తగ్గించుకోలేదు. ఆమెను మరింతగా వేధించడం ప్రారంభించాడు. తన తల్లిదండ్రులతో మాట్లాడకుండా, కలవకుండా కట్టడి చేసేవాడు. ఈ గొడవలు కొనసాగుతుండగానే స్వాతి మరోసారి గర్భం దాల్చింది. ఇటీవల పుట్టింటికి వెళ్లిన ఆమె పెద్దల నచ్చజెప్పడంతో 20 రోజుల క్రితం తిరిగి బోడుప్పల్‌కు వచ్చింది. అయితే స్వాతిపై అప్పటికే మహేందర్ అనుమానం పెంచుకున్నాడు.

ఆగస్టు 23న ఉదయం మహేందర్ రెడ్డి ఇంటి నుంచి బయటకు వెళ్లి సాయంత్రం 4 గంటలకు తిరిగి వచ్చాడు. వచ్చేటప్పుడు ఒక హ్యాక్సా బ్లేడు కొనుగోలు చేసి తెచ్చుకున్నాడు. పథకం ప్రకారం మళ్లీ గొడవ మొదలుపెట్టి.. స్వాతి గొంతు నులిమి చంపేశాడు.

హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని మంచంపై పెట్టి హ్యాక్సా బ్లేడుతో తల, కాళ్లు, చేతులు వేరు చేసి ప్లాస్టిక్ కవర్లలో మూటలుగా కట్టాడు. మొండాన్ని మాత్రం ఒక దిండులా ప్యాక్ చేసి ఇంట్లోనే ఉంచాడు. రాత్రి 7 గంటల తర్వాత ఒక్కో మూటను బ్యాగులో పెట్టుకుని బైక్‌పై వెళ్లి ప్రతాపసింగారం దగ్గర ఉన్న మూసీ నదిలో పారేశాడు. ఇలా మూడు విడతల్లో శరీర భాగాలను నదిలో విసిరేశాడు. అయితే మ్మొండాన్ని మాయం చేయటం మహేందర్ రెడ్డికి కష్టంగా మారింది. ఎలా మాయం చేయాలో తెలియక భయపడ్డాడు. హత్య తర్వాత మహేందర్ రెడ్డి కొత్త నాటకానికి తెరతీశాడు. స్వాతి ఫోన్ నుంచి ఆమె తల్లిదండ్రులకు 'మేము బానే ఉన్నాం' అని మెసేజ్ పంపాడు. ఆ తర్వాత తన సోదరికి ఫోన్ చేసి స్వాతి కనిపించడం లేదని నమ్మబలికాడు. అనుమానం



వచ్చిన సోదరి దిల్‌సుఖ్‌నగర్‌లో ఉండే భర్తను మహేందర్ వద్దకు పంపగా.. ఇద్దరూ కలిసి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మిస్సింగ్ కేసు పెట్టబోయారు. మహేందర్ నివాసమున్న ప్రాంతం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడంతో అక్కడకు వెళ్లారు. ఇన్‌స్పెక్టర్ ప్రశ్నలకు మహేందర్ పొంతన లేని సమాధానాలు చెప్పగా.. ఓసారి ఇంటికి వెళ్దామని పోలీసులు చెప్పారు. దీంతో బోడుప్పల్ లోని గదికి వెళ్లారు. గదిలో అనుమానస్పందగా ఓ మూట కనిపించగా దాన్ని విప్పిచూస్తే షాకింగ్ ఘటన కనిపించింది. మూటలో తల, కాళ్లు, చేతులు లేని మ్మొండెం కనిపించింది. దీంతో మహేందర్ రెడ్డి తానే చంపినట్లు నేరం అంగీకరించాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీసులు మూసీలో గాలించినా వరదల కారణంగా స్వాతి శరీర భాగాలు దొరకలేదు. ప్రస్తుతం మొండాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. తమ కూతుర్ని కిరాతకంగా హత్య చేసిన మహేందర్ రెడ్డిని ఉరి తీయాలని స్వాతి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## నగరంలో కొత్త పార్కులు..

హైదరాబాద్: నగర ప్రజలకు శుభవార్త. జీహెచ్‌ఎంసీ నగరంలో పచ్చదనం పెంచేందుకు కొత్త పార్కులను నిర్మించనుంది. రూ.30 కోట్ల వ్యయంతో మూడు జోన్లలో 56 ఎకరాల్లో నాలుగు పార్కులు రూపుదిద్దుకోనున్నాయి. పాత పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త వాటిని నిర్మించనున్నారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ పార్కులు నగర వాసులకు ఆహ్లాదకరమైన ప్రదేశాలుగా మారనున్నాయి. జీహెచ్‌ఎంసీ పరిధిలోని మూడు జోన్లలో కొత్తగా నాలుగు పార్కులను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిని శేరిలింగంపల్లి, సికింద్రాబాద్, ఖైరతాబాద్ జోన్లలో నిర్మించనున్నారు. మొత్తం 56 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 30 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు.

ఈ పార్కుల కోసం ఖాళీ ప్రదేశాలతో పాటు చెరువుల చుట్టూ ఉన్న బఫర్ జోన్లను కూడా వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ఈ నాలుగు పార్కులను ప్రయోగాత్మకంగా అభివృద్ధి చేసి, వాటి విజయం ఆధారంగా భవిష్యత్తులో మరిన్ని పార్కులను ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను సమీకరించడానికి జీహెచ్‌ఎంసీ వినూత్నంగా ఆలోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్స్ పథకం కింద కేటాయించే నిధులను ఈ ప్రాజెక్టుకు వినియోగించుకోవాలని కమిషనర్ కర్ణన్ నిర్ణయించారు.



**ఒక పార్కుకు రూ. 9 కోట్లు, మరో పార్కుకు రూ. 8.80 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టను న్నారు. నల్లగండ్ల వద్ద ఉన్న హుడా లేఅవుట్ కాలనీలో 12 ఎకరాల స్థలంలో కొత్త పార్కును నిర్మించనున్నారు. ఈ పార్కుకు రూ. 7 కోట్ల అంచనా వ్యయం అవుతుందని అధికారులు తెలిపారు.**

ఈ పథకం కింద కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నుంచి రూ. 25 కోట్లు రానుండగా, మిగిలిన రూ. 5 కోట్లు తన నిధుల నుంచి భరించనుంది.

జూబ్లీహిల్స్ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రెండు చిన్న పార్కులను పెద్దవిగా మార్చనున్నారు. ఒక్కో పార్కును 18 ఎకరాల చొప్పున అభివృద్ధి చేసి, వాటిని పూర్తిగా వినియోగంలోకి తీసుకురానున్నారు. ఒక పార్కుకు రూ. 9 కోట్లు, మరో పార్కుకు రూ. 8.80 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. నల్లగండ్ల వద్ద ఉన్న హుడా లేఅవుట్ కాలనీలో 12 ఎకరాల స్థలంలో కొత్త పార్కును నిర్మించనున్నారు. ఈ పార్కుకు రూ. 7 కోట్ల అంచనా వ్యయం అవుతుందని అధికారులు తెలిపారు. నగరానికి గుండెకాయ లాంటి ఇందిరా పార్కును ఆనుకుని ఉన్న 8 ఎకరాల స్థలంలో మరో పార్కును అభివృద్ధి చేయనున్నారు. దీని కోసం సుమారు రూ. 5.50 కోట్లు ఖర్చు చేయనున్నారు.

అర్బన్ బయోడైవర్సిటీ అధికారులు ఈ పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందిస్తున్నారు. త్వరలో అంటే వచ్చే నెల చివరి నాటికి ఈ ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ల ను ఆహ్వానించి నిర్మాణంతో పాటు నిర్వహణ బాధ్యతలను ఏజెన్సీలకు అప్పగించాలని జీహెచ్‌ఎంసీ యోచిస్తోంది. ఈ కొత్త పార్కులు నగరవాసులకు ఒక చక్కటి వినోద, విశ్రాంతి కేంద్రాలుగా మారనున్నాయి.

## మేక మాంసం పేరుతో దారుణం.. వండేటప్పుడు స్మెల్..

జగిత్యాల: జిల్లాలోని వర్షకొండ గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన మేక మాంసాన్ని అమ్మడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. వంట చేసేటప్పుడు దుర్వాసన రావడంతో ఈ మోసం బయటపడింది. గ్రామస్తులు వెంటనే గ్రామ కమిటీకి ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఆ మాంసాన్ని బయట పారవేశారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయని, మాంసం నాణ్యతను తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిన ఒక సంఘటన సంచలనాత్మకం అయింది. ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో.. అనారోగ్యంతో చనిపోయిన మేక మాంసాన్ని కోసి విక్రయించిన ఘటన స్థానికుల్లో ఆగ్రహం రేపింది. ఆదివారం కావడంతో గ్రామస్తులు మటన్ కొనుగోలు చేసుకున్నారు. అయితే వండే సమయంలో దుర్వాసన రావడంతో నిజం బయటపడింది. గ్రామస్థులు వెంటనే కమిటీకి సమాచారం అందించగా.. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ మాంసాన్ని స్వాధీనం చేసుకొని నిర్వీర్యం చేశారు.

### భయాందోళనలో ప్రజలు..

ఈ సంఘటనతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఒకవైపు వారాంతం కావడంతో ఇంట్లో వండుకుని తినాలని అనుకున్న కుటుంబాలు, బయట హొటళ్లలో భోజనం చేయాలని భావించిన వారు భయాందోళనకు లోనయ్యారు. సోషల్ మీడియాలో ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో పరిసర గ్రామాల ప్రజలు మరింత అప్రమత్తమయ్యారు. కొన్ని గ్రామ కమిటీలు దప్పు చాటింపు ద్వారా ప్రజలకు హెచ్చరికలు కూడా జారీ చేశాయి. చాలా వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మాంసం మార్కెట్లు నియంత్రణ లేకుండా సాగుతున్నాయి.

### అధిక కారణం.. అధికారుల నిర్లక్ష్యం..?

ఎక్కువ శాతం మేకలు, గొర్రెలు అధికారిక వధ శాలల్లో కాకుండా బహిరంగ ప్రదేశాల్లోనే వధ చేస్తున్నారు. వాటికి ఎలాంటి వెటర్నరీ పరీక్షలు లేకుండా మాంసం మార్కెట్‌లోకి వస్తోంది. దీనివల్ల అనారోగ్యకరమైన మాంసం వినియోగదారుల భోజనంలో చేరిపోతుంది. నిబంధనల ప్రకారం వెటర్న రీ అధికారులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి, మున్సిపల్ శాఖ స్టాంపింగ్ చేయాలి. కానీ ఈ విధానం సరిగా అమలు కావడం లేదు.

## ఒక్కో యూనిట్‌కు రూ.6 లక్షలు

తెలంగాణ: గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ప్రతిష్ఠాత్మక పథకం ఇందిరా సౌరగిరి జలవికాసం పథకం. పోడు భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చి, వాటికి నీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు ఐదేళ్ల కాలంలో సౌర పంపుసెట్ల ద్వారా నీటి వసతి కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



దీని ద్వారా దాదాపు 2.1 లక్షల మంది గిరిజన రైతుల ఆధీనంలో ఉన్న 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భారీ ప్రాజెక్టు కోసం రూ. 12,600 కోట్లు ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి ఖర్చు చేయనున్నారు. రైతులకు ఒక్కో యూనిట్‌కు రూ.6 లక్షలు కేటాయించనున్నారు. అయితే ఈ పథకంలో కీలక మార్పులు జరగనున్నాయి. మొదట జారీ చేసిన జీవో 15 ప్రకారం.. ఈ పథకంలో సోలార్ పంపుసెట్ల కొనుగోళ్లు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో జరగాలని నిర్ణయించారు. కాంట్రాక్టర్ల ఎంపిక, నాణ్యత నిర్వహణ, వార్షిక నిర్వహణ ఒప్పందం పర్యవేక్షణలో సమస్యలు ఉన్నట్లు తేలింది. ఈ సమస్యలను అధిగమించడానికి గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర స్థాయిలో కొనుగోళ్లను కేంద్రీకృతం చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. దీని ప్రకారం పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ను నోడల్ ఏజెన్సీగా నియమించాలని సూచించింది.

# రేషన్‌కార్డులు ఉన్నవారికి రెండు గుడ్‌న్యూస్‌లు..

ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు శుభవార్త తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమైంది. మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలో లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. సెప్టెంబర్ 15 నాటికి 1.46 కోట్ల కుటుంబాలకు కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కొత్త కార్డులు, చిరునామా మార్పు చేసుకున్నవారికి కూడా రేషన్ అందుబాటులో ఉంటుందని, భవిష్యత్తులో గోధుమలు కూడా ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్డుల్లో క్యూఆర్ కోడ్ ఉండటంతో దుర్వినియోగం అరికట్టబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్‌కార్డులు ఉన్నవారికి తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ మొదలుకాగా.. మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడ వరలక్ష్మీనగర్‌లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు ఇచ్చారు. 9 జిల్లాల్లో ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నారని.. సెప్టెంబర్ 15 కల్లా 1.46 కోట్ల కుటుంబాలకు కార్డులు ఇస్తామని తెలిపారు. అంతేకాదు కొత్తగా రేషన్ కార్డు తీసుకున్న వారికి, అడ్రస్ మార్చుకున్న వారికి కూడా రేషన్ పంపిణీ చేస్తామని.. భవిష్యత్తులో రేషన్ షాపుల ద్వారా గోధుమలు కూడా ఇస్తామన్నారు నాదెండ్ల మనోహర్. చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి మనోహర్. సాంకేతికతతో క్యూఆర్ కోడ్ ఉన్న కార్డులు తయారు చేశామని.. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుందన్నారు. రేషన్ డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాలను ఆధునీకరిస్తున్నామని.. రాష్ట్రంలో ప్రస్తుతం 29,797 రేషన్ షాపులు ఉన్నాయని.. ప్రజల అవసరాల మేరకు షాపుల సంఖ్య పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. అవసరమైన చోట సబ్ డిపోలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

ఇవాళ మొత్తం 9 జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమైంది. విజయనగరం, ఎన్టీఆర్, తిరుపతి, విశాఖపట్నం, నెల్లూరు, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చి గోదావరి, కృష్ణా జిల్లాల్లో పంపిణీ చేస్తున్నారు.




ఆగస్టు 30 నుంచి చిత్తూరు, కాకినాడ, గుంటూరు, ఏలూరు జిల్లాల్లో పంపిణీ చేస్తారు. సెప్టెంబర్ 6 నుంచి అనంతపురం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తారు. సెప్టెంబర్ 15 నుంచి బాపట్ల, పల్నాడు, కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల్లో కార్డులు పంపిణీ చేస్తారు. ఏపీ ప్రభుత్వం సెప్టెంబరు నుంచి ఈ కొత్త రేషన్ కార్డులతో సరుకులు పంపిణీ చేస్తుంది. దీని కోసం కొత్త ఈ-పోస్ యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ స్మార్ట్ కార్డులను స్వైప్ చేస్తే వివరాలు తెలుస్తాయి.. సిమ్, వైఫై, హాట్‌స్పాట్, బ్లూటూత్, టచ్ స్క్రీన్ వంటి సాంకేతికతతో పనిచేస్తుంది. అంతేకాదు ఒకవేళ లబ్ధిదారుడి వేలిముద్ర పడకున్నా నో టెన్షన్.. ఈ మెషిన్‌లోని కెమెరా ద్వారా ఐరిస్ స్కాన్ చేయొచ్చని చెబుతున్నారు.. అంతేకాదు జీపీఎస్ ట్రాక్ ఉందట. జస్ట్ అలా క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు వెంటనే ఆ కార్డు వివరాలు వస్తాయి. ఈ కార్డులో ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వ లోగో ఉంటుంది.. అలాగే లబ్ధిదారు ఫొటో, క్యూఆర్ కోడ్, రేషన్ నంబర్ ఉంటుంది. మరోవైపు లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాలను ప్రింట్ చేశారు.

## తల్లి నమ్మకాన్ని నిలబెట్టిన మహాలక్ష్మిలు



చిత్తూరు: 18 ఏళ్ల క్రితం ఆ కుటుంబం.. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయింది. పైగా నలుగురు ఆడపిల్లలు.. ఒక మగపిల్లాడు ఉన్నా.. కనీసం ఏదో ఒక పని చేసి తల్లికి ఆసరాగా ఉండేవాడు. కానీ, తల్లి ఒక్కతే నలుగురు కూతుర్లను సాకాలి. అయినా ఆమె వెనుకడుగు వేయలేదు. కూతుర్లకు ధైర్యం చెప్పింది. వారిలోని ప్రతిభను గుర్తించి వెన్ను తట్టింది. మీకు నేనున్నాను.. మీరు బాగా చదువుకోండి అని తన రెక్కలు ముక్కలు చేసి వారిని బాగా చదివించింది. ఫలితంగా ఆ ఇంట్లోని నలుగురు ఆడపిల్లలు.. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించారు. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం వేపమాకులపల్లెకు చెందిన సీతప్పగారి మునివెంకటప్ప, గౌరమ్మ దంపతులకు వీణాకుమారి, వాణి, వనజాక్షి, శిరీష. ఆరుగాలం కష్టపడినా... ఎన్ని పెట్టుబడులు పెట్టినా.. వ్యవసా యంలో నష్టమే తప్ప లాభం రాలేదు. అయినా రాజీ పడకుండా పిల్లల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలనుకున్నారా తల్లిదండ్రులు. కానీ, 2007లో మునివెంకటప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఆ సమయంలో పిల్లలు ఆ తల్లి కష్టాన్ని గుర్తించి.. వీలు దొరికినప్పుడల్లా ఇంటి పని, వ్యవసాయంలో సాయం చేసేవారు. అలా నలుగురు కూతుర్లు డిగ్రీ పూర్తిచేశారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధనే లక్ష్యంగా నిరంతరం శ్రమించి పోటీ పరీక్షలకు హాజరయ్యారు. ఎన్ని కష్టాలున్నా.. మ్నెక్కవోని దీక్షతో ప్రయత్నించిన వారిని విజయం వరించింది. నేడు ఆ ఇంట్లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం అహర్నిశలు శ్రమించే ఎంతోమందికి వీరు ఆదర్శంగా నిలిచారు.

## ఒక్క యాప్ ఉంటే చాలు పండగే..

విజయవాడ: ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సరికొత్త అస్త్రాన్ని సిద్ధం చేసింది! నగరంలో ట్రాఫిక్ రద్దీ వివరాలు తెలుసుకునేందుకు, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించేందుకు వీలుగా ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించారు. వర్ష సూచనలు, రైలు, బస్సు వివరాలతో పాటు ఈ-చలానాలు కూడా చెల్లించవచ్చు. ఇంతకీ ఈ యాప్ ఎలా పనిచేస్తుంది? ప్రజలకు ఇది ఏ విధంగా ఉపయోగపడుతుంది, వేచి చూడాల్సిందే!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్ర రాజధాని అమరావతి పరిదిలోకి వచ్చే విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు వేశారు. విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ఒక కొత్త యాప్‌ను తయారు చేయిస్తున్నారు. ఇది ఆధారితమైనది.. త్వరలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా దీనిని ప్రారంభిస్తారు. ఈ యాప్ ట్రాఫిక్ జామ్ సమస్యకు చెక్ పెట్టొచ్చంటున్నారు.

పోలీసులు వాడుతున్న 'అస్త్రం' అనే ఏఐ టూల్ ఇకపై ప్రజలకు కూడా అందుబాటులోకి రానుంది. గతేడాది దసరా నుంచి పోలీసులు దీన్ని ఉపయోగించనున్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి టెలిగ్రామ్ ద్వారా సమాచారం పంపుతున్నారు.. ఇది బాగా పనిచేయడంతో ప్రజలకు కూడా ఈ సేవలు అందించాలని నిర్ణయించారు. దీని ద్వారా ట్రాఫిక్ రద్దీ గురించి సీఐలు, ఎస్సైలకు తెలుస్తుంది. ఆ సమాచారంతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నారు. ఈ టూల్ బాగా పనిచేయడంతో ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. త్వరలోనే ఇది యాప్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఇది ట్రాఫిక్ రద్దీ గురించి హెచ్చరిస్తుంది. ఈ యాప్‌లో నగర మ్యాప్‌ను జత చేస్తారు. దీని ద్వారా అన్ని రూట్లలో ట్రాఫిక్ ఎలా ఉందో తెలుసుకోవచ్చు. ఒకవేళ 300 మీటర్ల వరకు వాహనాలు ఆగిపోతే, ట్రాఫిక్ మధ్యస్తంగా ఉందని చూపిస్తుంది. 300 నుంచి 500 మీటర్ల వరకు ఆగిపోతే, ట్రాఫిక్ ఎక్కువగా ఉందని చూపిస్తుంది. ట్రాఫిక్ అంతకంటే ఎక్కువ దూరం ఆగిపోతే మళ్లీ అలర్ట్ వస్తుంది. మొబైల్‌లో జీపీఎస్ ఆన్ చేసుకుంటే ట్రాఫిక్ వివరాలు తెలుసుకోవచ్చు. రద్దీగా ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలను కూడా చూపిస్తుంది. వర్షం పడి రోడ్లపై నీరు నిలిస్తే ఆ సమాచారం కూడా తెలుసుకోవచ్చు. ప్రభుత్వ కార్యక్రమాల వల్ల ట్రాఫిక్ మళ్లింపులు ఉంటే, గ్రీన్ ఛానల్ ఉన్న వీవీఐపీల వాహనాలు వెళ్తున్నప్పుడు నోటిఫికేషన్లు వస్తాయి.



'మనం ఎక్కడ ఉన్నాం, ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఎలా ఉంది, . ఒకవేళ ట్రాఫిక్ ఎక్కువగా ఉంటే వేరే దారిలో ఎలా వెళ్లాలి' అని కూడా సూచిస్తుంది. ఈ కొత్త యాప్ ద్వారా రైళ్లు, బస్సుల వివరాలు తెలుసుకోవచ్చు. వాతావరణ సమాచారం కూడా తెలుసుకోవచ్చు. అంతేకాదు, ఈ-చలానాలు కూడా చెల్లించవచ్చు.. వాహనం నంబర్ ఎంటర్ చేస్తే పేమెంట్ గేట్‌వేకు వెళ్లేలా దీనిని తయారు చేశారు. వీటితో పాటుగా వర్షం పడే అవకాశం, ఉష్ణోగ్రత, గాలిలో తేమ వంటి వివరాలు ప్రతి గంటకు అప్‌డేట్ అవుతాయి. మొత్తం మీద ట్రాఫిక్ కంట్రోల్ సహా వాతావరణ హెచ్చరికలు.. ఇలా ఈ యాప్ ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయంటున్నారు.

## డ్వాక్రా మహిళలకు శుభవార్త.. ఒక్కొక్కరికి రూ.12వేలు...

ఆంధ్రప్రదేశ్: మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ మహిళలకు శుభవార్త తెలిపారు. 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తు చేశారు. ర్యాపిడోతో కలిసి వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉందని, మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. రవాణా అనేది కేవలం ప్రయాణమే కాదని, ఇది ఒక అవకాశమని ఆయన అన్నారు.



ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు మంత్రి నారా లోకేష్ మరో తీపికబురు చెప్పారు. 'స్త్రీ శక్తి' పథకం విజయవంతమైందని.. ఈ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ర్యాపిడోతో కలిసి వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. రవాణా అంటే కేవలం ప్రయాణం మాత్రమే కాదు.. ఇది అవకాశం అన్నారు. మంత్రి ఇది మంచి ప్రభుత్వం అంటూ విజయవాడకు చెందిన మహిళ ర్యాపిడో బైక్ నడుపుతున్న వీడియోను ఆమె సక్సెస్ స్టోరీగా లోకేష్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

'ఆమె స్వాతంత్ర్యం గురించి కలలు కనేది.. ఇప్పుడు ఆ దిశగా ప్రయాణిస్తోంది. మన SthreeShakti ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతం అయింది. ఇప్పుడు Rapido Bikeతో కలిసి ఒక ప్రకటన చేస్తున్నాము. 1000 మందికి పైగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు డ్రైవర్లుగా మారారు. ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు EV కొనుగోలు కోసం బైక్ లోన్లు తీసుకుంటున్నారు. వాళ్ళు గర్వంగా సంపాదిస్తున్నారు. mobility అనేది ప్రయాణం మాత్రమే కాదు.. ఇది అవకాశం, గౌరవం, ఆశ అంటున్నారు. ఇది మహిళలకు ఒక గొప్ప అవకాశం' అన్నారు మంత్రి లోకేష్.

విజయవాడ కేదారేశ్వరపేటకు చెందిన భవాని ర్యాపిడో డ్రైవర్‌గా ఉపాధి పొందుతున్నారు. ఆమె డ్వాక్రా రుణం తీసుకుని స్కూటీ కొనుగోలు చేశారు.. ర్యాపిడో నడుపుతూ ఆమె తన కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన భర్త ఉద్యోగం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారని.. అయినా కానీ తాను కష్టాలకు కుంగిపోకుండా ర్యాపిడో ద్వారా కుటుంబానికి అండగా నిలిచానన్నారు. ర్యాపిడో ద్వారా ప్రతి నెలా సంపాదిస్తున్న డబ్బులుతో తన కుటుంబ అవసరాలు తీరుతున్నాయన్నారు. తన పిల్లల్ని చదివించుకుంటున్నట్టు తెలిపారు. వాస్తవానికి స్కూటీ విలువ రూ.లక్షా20వేలని.. కానీ ప్రభుత్వం రూ.12 రాయితీ కల్పిస్తోందన్నారు. మిగిలిన డబ్బుల్ని కూడా బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నారని తెలిపారు. అయితే తనకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళల్లో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి ఈ ఎలక్ట్రిక్ వాహనాలు ఇస్తోంది. బైక్, స్కూటీ లేదా ఆటో డ్వాక్రా గ్రూప్ ద్వారా తీసుకుంటే సబ్సిడీ కూడా ఇస్తారు. అంతేకాదు, వాహనం కొనడానికి బ్యాంకు రుణం కూడా ఇప్పిస్తారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చు. స్కూటీ లేదా బైక్ కొంటే రూ.12 వేలు సబ్సిడీ వస్తుంది.. ఆటో కొంటే రూ.30 వేలు సబ్సిడీ ఇస్తారు. ఈ వాహనాలు కొనుగోలు చేయడానికి బ్యాంకు ద్వారా రుణం కూడా ఇప్పిస్తారు. మరింత సమాచారం కోసం ఆయా జిల్లాలోని మెప్మా అధికారులను కలవండి. చాలా నగరాల్లో మహిళలు ఈ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ డబ్బుతో ఇల్లు గడుపుకోవడానికి, పిల్లలను చదివించడానికి ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

## వైఎస్ జగన్ తిరుమలకు వెళుతున్నారా?..

ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు సంబంధించి సోషల్ మీడియాలో ఓ ప్రచారం జరుగుతోంది. ఆయన ఈ నెల 28న తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళుతున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ జగన్ షెడ్యూల్‌లో ఈ వారం తిరుమల పర్యటన కూడా ఉందంటూ కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. రెండు రోజులుగా జగన్ తిరుమల పర్యటన అంటూ ట్వీట్‌లు వైరల్ అవుతున్నాయి. 'ఈ వారం వైఎస్ జగన్ గారి షెడ్యూల్ 26-08-2025 తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరీ సమావేశం.. 27-08-2025 తిరుమల శ్రీవారి వేంకటేశ్వర స్వామి దర్శనం.. 28-08-2025 చెన్నై ప్రైవేట్ ప్రోగ్రామ్' ఉంటుందని చెబుతూ ప్రచారం చేస్తున్నారు. కొందరు ఈ నెల 27న తిరుమలకు వెళుతున్నారంటూ కూడా ప్రచారం చేస్తున్నారు. అయితే వైఎస్ జగన్ తిరుమలకు వెళ్లడం లేదంటూ పార్టీ శ్రేణులే అంటున్నాయి. 'ఈ నెల 28న తిరుమలకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అనేది పూర్తిగా అవాస్తవం.. జగన్ గారి పర్యటన వివరాలు ఏవైనా పార్టీ అఫీషియల్ అకౌంట్ నుండి ప్రకటించడం జరుగుతుంది' అంటున్నారు.

ఇప్పటి వరకు వైఎస్ జగన్ తిరుమల పర్యటనపై ఎలాంటి అధికారిక సమాచారం లేదంటున్నారు. జగన్ మాజీ ముఖ్యమంత్రి కాబట్టి షెడ్యూల్ ముందే నిర్ణయిస్తారు.. మరో మూడు రోజులే ఉండటం.. ఇప్పటి వరకు సమాచారం లేకపోవడంతో ఈ వారంలో తిరుమల వెళ్లడం అసాధ్యమంటున్నారు. అంతేకాదు జగన్ ఈ నెల 27న తిరుమలకు వెళ్లడానికి అవకాశం ఉండదు అంటున్నారు.. మరికొందరు ఒక అడుగు ముందుకేసి.. 'తిరుమలకు జగన్ వెళుతున్నారని.. అన్యమతస్తుడు కాబట్టి డిక్లరేషన్ మీద సంతకం పెడితేనే స్వామి వారి దర్శనం అంటున్న టీటీడీ.. గతంలో మాదిరిగా డిక్లరేషన్ ఇచ్చేది లేదంటున్న వైసీపీ' అంటూ ప్రచారం చేస్తున్నారు. అయితే వైఎస్ జగన్ తిరుమల పర్యటనపై అసలు క్లారిటీనే లేదంటున్నారు. మొత్తం మీద వైఎస్ జగన్ తిరుమల పర్యటన పేరుతో పెద్ద హడావిడి చేస్తున్నారు.. కానీ అదంతా ఫేక్ అంటున్నారు.

## తొలి ప్రయత్నంలో ప్రభుత్వ టీచర్ ఉద్యోగం..

**2017లో మామిడికుదురు జెడ్పీ హైస్కూల్‌లో ఉన్న సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఇంటర్ పూర్తి చేశారు. అనంతరం భీమిలిలోని కాలేజీలో డీఎడ్ పూర్తిచేశారు. ఆ తర్వాత డీఎస్సీపై ఫోకస్ పెట్టారు షంషుద్దీన్.. పగలు తాపీపని చేసుకుంటూ.. రాత్రి సమయంలో, విరామ సమయంలో చదువుకున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ రాగానే మరింత ఫోకస్ పెట్టారు.. అయితే తొలి ప్రయత్నంలోనే షంషుద్దీన్ కల నెరవేరింది.**

కోనసీమ: జిల్లాకు చెందిన మహ్మద్ షంషుద్దీన్ పేదరికాన్ని జయించి టీచర్ ఉద్యోగం సాధించారు. తండ్రి లేని షంషుద్దీన్ కుటుంబ పోషణ కోసం తాపీ పని చేస్తూనే రాత్రిపూట చదువుకున్నారు. డీఎస్సీలో 87.7087 మార్కులు సాధించి బీసీ(ఈ) కేటగిరీలో మొదటి ర్యాంకు సాధించారు. తొలి ప్రయత్నంలోనే ఉపాధ్యాయుడిగా ఎంపికైన షంషుద్దీన్ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. అతని కష్టానికి ఫలితం దక్కిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జీవితంలో ఓ లక్ష్యం ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదుర్కొని విజయం సాధించొచ్చని నిరూపించారు ఓ యువకుడు. జీవితంలో ఆటుపోట్లను తట్టుకుని గెలుపును అందుకున్నారు. పగలు తాపీ పని చేసుకుంటూ రాత్రి చదువుకుని.. టీచర్ ఉద్యోగం సంపాదించారు. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ నియామకాలకు సంబంధించి మెరిట్ జాబితా విడుదలకాగా.. పేద కుటుంబం నుంచి కష్టాలను దాటుకుని తొలి ప్రయత్నంలోనే ఉపాధ్యాయుడు కాబోతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లామామిడికుదురు మండలం మగటపల్లికి చెందిన మహ్మద్ షంషుద్దీన్ తాపీపని చేస్తూనే ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ప్రయత్నించారు. ఎస్జీటీ తెలుగు ఉపాధ్యాయుడిగా 87.7087 మార్కులతో జిల్లాలో 46వ ర్యాంకు, బీసీ(ఈ)లో మొదటి ర్యాంకు సాధించారు.

తండ్రి ఖాసిం షంషుద్దీన్ చిన్నతనంలోనే చనిపోయారు.. కష్టపడి చదివి పదో తరగతిలో 529 మార్కులు సాధించారు. పాపం పేదరికం కారణంగా చదువును ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది.. షంషుద్దీన్ సోదరులు షాబుద్దీన్, నసీరుద్దీన్‌తో కలిసి తాపీ పని చేసుకున్నారు. ముగ్గురు కలిసి తాపీ పనికి వెళితే కానీ పూట గడవని పరిస్థితి.. కానీ షంషుద్దీన్‌కు మాత్రం బాగా చదువుకోవాలని ఆశ. అయితే ఈ విషయం తెలుసుకున్న తల్లి వలీజాన్.. సోదరులు షాబుద్దీన్, నసీరుద్దీన్ షంషుద్దీన్‌ను ప్రోత్సహించారు.

తల్లి, సోదరులు ఇచ్చిన స్ఫూర్తితో షంషీద్దీన్ ఆరేళ్ల విరామం తర్వాత తొలి అడుగు వేశారు. చదువుకోవాలని నిర్ణయం తీసుకుని.. 2017లో మామిడికుదురు జెడ్పీ హైస్కూల్‌లో ఉన్న సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఇంటర్ పూర్తి చేశారు. అనంతరం భీమిలిలోని కాలేజీలో డీఎడ్ పూర్తిచేశారు. ఆ తర్వాత డీఎస్సీపై ఫోకస్ పెట్టారు షంషుద్దీన్.. పగలు తాపీపని చేసుకుంటూ.. రాత్రి సమయంలో, విరామ సమయంలో చదువుకున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ రాగానే మరింత ఫోకస్ పెట్టారు.. అయితే తొలి ప్రయత్నంలోనే షంషుద్దీన్ కల నెరవేరింది. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే చదువుపై ఫోకస్ పెట్టి తాపీ పనులు చేసుకుంటూ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించిన షంషుద్దీన్ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన్ను అందరూ అభినందిస్తున్నారు.. అతడి కుటుంబసభ్యులు ఆనందంలో ఉన్నారు.



## తీరనున్న ట్రాఫిక్ కష్టాలు..

గుంటూరు: గుంటూరు వాసుల ఎనిమిదేళ్ల నిరీక్షణకు తెరపడింది. నందివెలుగు ఆర్వోబీ పనులు మళ్లీ మొదలయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్ నుంచి నందివెలుగు రహదారిలో ఈ రైల్ ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 2018లో నందివెలుగు ఆర్వోబీ పనులు మొదలయ్యాయి. అప్పటి టీడీపీ ప్రభుత్వం.. ఈ పనులు మొదలుపెట్టింది. అయితే వైసీపీ హయాంలో నందివెలుగు ఆర్వోబీ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అయితే కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకోవటంతో నందివెలుగు ఆర్వోబీ పనులు మళ్లీ మొదలయ్యాయి. ఇటీవలే కేంద్రం నిధులు కూడా మంజూరు చేయడంతో కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టారు. ఆర్వోబీ పైభాగంలో నిలిచిపోయిన పిల్లర్ల పనులు ప్రస్తుతం చేపడుతున్నారు. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ పనులు మొదలు కావటంతో స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వంతెన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

నందివెలుగు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పదేళ్ల కిందట ఆమోదం లభించింది. గుంటూరు – హనుమాన్‌పాలెం మధ్యన 850 మీటర్ల పొడవుతో ఈ రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు 2014లో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. రూ.17 కోట్ల అంచనా వ్యయంతో 2018లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 17 కోట్ల రూపాయల్లో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.6 కోట్లు కాగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటా రూ.11 కోట్లు అయితే సగం పనులు పూర్తయ్యాక ఆర్థికపరమైన సమస్యలతో నందివెలుగు ఆర్వోబీ ప్రాజెక్టు ఆగిపోయింది. రైల్వే శాఖ తన పనులను షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయగా.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు మంజూరు కాకపోవటంతో పనులు ఆగిపోయాయి. దీంతో సగం పూర్తై.. మిగతా సగం నిర్మాణం జరగక ప్రాజెక్టు అలా ఉండిపోయింది.

అయితే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ చొరవతో రైల్వేశాఖ నిధులు విడుదల చేసేందుకు అంగీకరించింది. దక్షిణ మధ్య రైల్వే టెండర్లను ఖరారు చేయగా.. టెండర్లు దక్కించుకున్న సంస్థ నిర్మాణ పనులు మొదలుపెట్టింది. ఆర్వోబీ పొడవు 850 మీటర్లు. వెడల్పు 7.5 మీటర్లు. రెండు వరుసలుగా నిర్మించనున్నారు. రెండువైపులా కాలి నడకకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏడాదిలోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గుంటూరు – తెనాలి మార్గంలో 2వ లైను, విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. ఫలితంగా రైళ్ల రాకపోకలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఈ మార్గంలో రాకపోకలు పెరుగుతాయనే ఉద్దేశంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఈ ఆర్వోబీ నిర్మాణం చేపడుతున్నారు.

## ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆస్పత్రులు..



ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆస్పత్రులు నిర్మించాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ విషయాన్ని ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. విశాఖపట్నం, కాకినాడలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. అలాగే రాష్ట్రంలోని తొలిసారిగా నేచర్ క్యూర్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ విశాఖపట్నంలో నిర్మించనున్నట్లు మంత్రి వివరించారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో నేచర్ క్యూర్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మించాలని ప్రణాళికలు రచిస్తోంది. రాష్ట్రంలో ఏర్పాటు కానున్న తొలి నేచర్ క్యూర్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఇదే కానుంది. ఈ నేచర్ క్యూర్ మెడికల్ కాలేజీలో బ్యాచిలర్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగాసైన్సెస్ కోర్సును బోధించనున్నారు. 20260-27 విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సును బోధించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. దీనితో పాటుగా విశాఖపట్నం, కాకినాడలో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆస్పత్రులు నిర్మించాలని ఏపీ సర్కారు భావిస్తోంది. ఈ మేరకు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

విశాఖపట్నంలోని విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రాంగణంలో ఈ నేచర్ క్యూర్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ నిర్మించనున్నారు. రూ.16.40 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. 2026- 27 విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించేలా.. 50 సీట్లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రచిస్తున్నారు. కాలేజీతో పాటుగా 50 పడకల సామర్థ్యం ఉండే ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆస్పత్రి నిర్మించనున్నారు. హోమియోపతి, ఆయుర్వేద, యునాని వైద్యసేవలు ఈ ఆయుష్ ఆస్పత్రి ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. అలాగే ఆరు కోట్ల రూపాయలతో సొంత్యం ప్రాంతంలో ఆయుర్వేద మెడిసిన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ అండ్ క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ల్యాబ్‌లో పరికరాల కోసం ప్రభుత్వం మరో ఐదు కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని తెలిపారు.

ధర్మవరం, కాకినాడలో ఆయుర్వేద మెడికల్ కాలేజీల ఏర్పాటు కోసం నేషనల్ ఆయుష్ మిషన్‌కు ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రూ.45 కోట్లతో వీటిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు వివరించారు. ధర్మవరంలో ప్రతిపాదించిన ఆయుర్వేదిక్ కాలేజీలో 50 పడకల సామర్థ్యంతో ఆయుర్వేదిక్ ఆస్పత్రిని కూడా ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలు పరిశీలిస్తున్నట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

# శ్రీలీల సక్సెస్ వెనుక జూ.ఎన్టీఆర్..



హీరోయిన్ శ్రీలీల డాన్స్ ప్రతిభకు జూనియర్ ఎన్టీఆర్ ప్రేరణ అని ఆమె తల్లి స్వయంగా వెల్లడించారు. ఇటీవల జయమ్ము నిశ్చయమ్మురా టాక్ షోలో మాట్లాడుతూ.. చిన్ననాటి ఎన్టీఆర్ భరతనాట్యం చేస్తున్న ఫోటోను చూసి, తనకెప్పుడైనా ఆడపిల్ల పుడితే ఇలాగే డాన్స్ నేర్పించాలి అని అప్పుడే నిర్ణయించుకున్నానని చెప్పారు. ఈ విషయాన్ని తానా సభల్లో ఎన్టీఆర్‌కే చెప్పినట్లు గుర్తుచేశారు. ఆ ఆలోచనతోనే శ్రీలీలకు చిన్నప్పటి నుంచి డాన్స్ ట్రైనింగ్ ఇచ్చారని వెల్లడించారు.

ప్రస్తుత తరంలో తెలుగు సినీ ఇండస్ట్రీలో బెస్ట్ డ్యాన్సర్ ఎవరు అంటే ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ అని చెబుతారు. చిన్నతనంలోనే కూచిపూడి డ్యాన్స్ నేర్చుకున్న ఎన్టీఆర్ ఎన్నో వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి మరెంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడు. సినిమాల్లో డ్యాన్స్‌తో ఇరగదీసే శ్రీలీలకి కూడా ఆయనే ప్రేరణ అన్న విషయం మాత్రం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఆమె తల్లి డాక్టర్ స్వర్ణలత స్వయంగా తెలిపారు.

సీనియర్ నటుడు జగపతిబాబు హోస్ట్‌గా 'జయమ్మ నిశ్చయమ్మురా' టాక్ షో ఇటీవలే మొదలైన సంగతి తెలిసిందే. ఫస్ట్ ఎపిసోడ్‌కి గెస్ట్‌గా అక్కినేని నాగార్జున హాజరై తన జీవితానికి సంబంధించిన అనేక సంగతులు పంచుకున్నారు. రెండో ఎపిసోడ్‌కి హీరోయిన్ శ్రీలీల గెస్ట్‌గా వచ్చింది. ఈ షోలో తన చిన్ననాటి విషయాల నుంచి హీరోయిన్ అయినప్పటి వరకు ఎన్నో సంగతుల్ని జగపతిబాబుతో షేర్ చేసుకుంది.

శ్రీలీల సంగతులు చెప్పడానికి ఆమె తల్లి డాక్టర్ స్వర్ణలత కూడా వేదికపైకి వచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ చిన్నతనంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చిన ఫోటోను జగపతి బాబు చూపించగానే స్వర్ణలత పాత విషయాల్లోకి వెళ్లిపోయారు. 1997 లాస్ ఏంజెల్స్‌లో జరిగిన తానా సభల్లో ఎన్టీఆర్ నృత్య ప్రదర్శనని తిలకించాను. అప్పుడే ఆయన్ని కలిసి మాట్లాడాను. ఆ తర్వాతే నాకు కూతురు పుడితే కచ్చితంగా డ్యాన్సర్‌ని చేయాలని నిర్ణయించుకున్నాను. అనుకున్నట్లే నాకు కూతురు పుట్టడంతో తనకి డ్యాన్స్ నేర్పించాను. అలా ఎన్టీఆర్ స్ఫూర్తితోనే శ్రీలీల మంచి డ్యాన్సర్ అయింది' అని స్వర్ణలత చెప్పుకొచ్చారు.



# మళ్లీ పోలీస్ యూనిఫామ్

కొంతమంది హీరోలని పోలీస్ యూనిఫామ్‌లో చూస్తే ముచ్చటేస్తుంది. వారు అలాంటి పాత్రల కోసమే పుట్టారేమో అనిపిస్తుంటుంది. అలాంటి హీరోల్లో సూర్య ఒకరు. తెరపై ఆయన పోలీస్ గెటప్ వేస్తే ప్రేక్షకులు విజిల్స్ కొడతారు. సూర్య బాడీ లాంగ్వేజ్ ఆ పాత్రలకి అచ్చుగుద్దినట్లు సరిపోతుంది. పోలీస్ ఆఫీసర్‌గా సూర్య చాలా సినిమాలే చేశాడు. 2023లో వచ్చిన గౌతమ్ మీనన్ డైరెక్షన్లో వచ్చిన 'కాక్కకాక్క' సూర్య పోలీసుగా అదరగొట్టేశాడు. ఈ మూవీయే తెలుగులో 'ఘర్షణ'గా రీమేక్ అయింది. ఇక సింగం సిరీస్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఈ సిరీస్‌లో మూడు చిత్రాలు రాగా తమిళంతో పాటు తెలుగులోనూ ఒకదానికొకటి మించి హిట్టయ్యాయి. ఇందులో సూర్య అగ్రెసివ్ యాక్టింగ్, యాక్షన్ సీక్వెన్స్ అదిరిపోతాయి. తొలి సినిమా(తెలుగులో 'యముడు') మూరుమూల పోలీస్‌స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉండే సూర్య.. మూడో పార్ట్ దగ్గరికొచ్చేసరికి సూపర్‌కాప్‌గా మారిపోతాడు. అతడి తెగువ, ధైర్య సాహసాలకు విదేశీ పోలీసులు సైతం సెల్యూట్ చేస్తారు. ఈ సిరీస్‌లో నాలుగో పార్ట్ కోసం ప్రేక్షకులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇటీవల వరుస ఫ్లాపుల్లో ఉన్న సూర్య.. 'సింగం 4' తీస్తే మళ్లీ విజయాల బాట పడతాడని ఆయన ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

తాజాగా విషయానికొస్తే.. సూర్య మరోసారి పోలీస్ యూనిఫామ్ వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. అయితే అది 'సింగం 4' కోసం కాదు. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ తెరకెక్కించే ఈ చిత్రంలో సూర్య పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. సూర్యకి 47వ సినిమాగా రానున్న ఈ చిత్రాన్ని సూర్య సొంత బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించనుంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నారు. ఈ ఏడాది చివర్లో షూటింగ్ మొదలుకానున్నట్లు కోలీవుడ్ వర్గాల సమాచారం. 'కంగువా'తో పాన్ ఇండియా రేంజ్ హిట్టు కొట్టాలని ప్రయత్నించి బొక్కబోర్లా పడ్డ సూర్య.. ఇటీవల 'రెట్రో' వచ్చి నిరాశ పరిచాడు. విలక్షణ నటుడిగా పేరొందిన అతడు ఇటీవల కాలంలో రొటీన కథలు ఎంచుకోవడంతోనే దెబ్బతింటున్నాడని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం కోలీవుడ్‌లో ఓ శూన్యత కనిపిస్తోంది. నంబర్‌వన్ హీరోగా ఉన్న విజయ్ రాజకీయాల్లోకి వెళ్లడంతో ఇకపై సినిమాలు చేయనని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన చివరిగా నటిస్తోన్న 'జననాయగన్' మూవీ సంక్రాంతికి రానుంది. 2026లో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనన్న వేళ ఆ ఫలితాన్ని బట్టి విజయ్ నిర్ణయం మారొచ్చు. ఒకవేళ ఆయన ఎమ్మెల్యేగా గెలిచి నిర్ణయాత్మక శక్తిగా ఎదిగితే మాత్రం ఇక సినిమాలు చేయకపోవచ్చు. ఇక మరోస్టార్ అజిత్ ఓ వైపు సినిమాలు మరోవైపు రాక్ రేసులతో బిజీగా ఉంటున్నారు. తన సినిమాలేదో తాను తీసుకోవడం తప్ప ఆయనకు నంబర్‌వన్ రేసుపై ఆసక్తి లేదు. ఇక సీనియర్ హీరోలైన రజినీకాంత్ వరుసగా సినిమాలు లైన్లో పెడుతున్నా ఆయన వయసు 75 ఏళ్లు. త్వరలోనే రజినీ సినిమాలకు రిటైర్‌మెంట్ ప్రకటిస్తారన్న ప్రచారం సాగుతోంది. మరో సీనియర్ హీరో కమల్‌హాసన్ ఇటీవల ఇండియన్ 2, థగ్‌లైఫ్ వంటి డిజాస్టర్లు ఎదుర్కోవడంతో మార్కెట్ పూర్తిగా పడిపోయింది. ప్రస్తుతం ఆయనతో సినిమాలు తీసేందుకు ఎవరూ ఆసక్తి చూపించడం లేదు. పైగా ఇటీవలే ఆయన డీఎంకే పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా కోలీవుడ్‌లో ఓ శూన్యత కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే సూర్య మంచి కథలు ఎంపిక చేసుకుని విజయాలు అందుకుంటే తమిళంలో నంబర్ హీరోగా అవతరించే అవకాశం దక్కుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# బ్యాడ్‌లక్ కంటిన్యూ..



దుల్కర్ సల్మాన్‌తో నటించే అవకాశాన్ని పూజా హెగ్డే కోల్పోయిందన్న టాక్ ఫిల్మ్‌నగర్‌లో చక్కర్లు కొడుతోంది. అధికారికంగా ఆమె తప్పుకుందని చెప్పకపోయినా, ఇండస్ట్రీ వర్గాలు మాత్రం "పూజాను టీమ్‌నే తీసేసింది" అని గుసగుసలాడుతున్నాయి. ఆమె ప్లేస్‌లో శృతి హాసన్‌ను తీసుకోవాలని యోచిస్తున్నారని, త్వరలోనే ప్రకటన వెలువడే అవకాశముందని సమాచారం. వరుసగా ఫ్లాపుల్లో కూరుకుపోయిన పూజాకు ఇది మరో పెద్ద దెబ్బగానే భావిస్తున్నారు. ఫ్లాపుల్లో కూరుకుపోయిన పూజా పాపను పైకి లాగే నాథుడు ఎవరు అని అటు ఇండస్ట్రీ.. ఇటు అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

సినీ ఇండస్ట్రీ అంటేనే మాయా ప్రపంచం. అక్కడ ఎప్పుడు ఎవరు స్టార్లు అవుతారో, స్టార్లుగా ఉన్నవారు ఎప్పుడు కింద పడిపోతారో చెప్పడం కష్టం. ఎన్ని ఫ్లాపులు వచ్చినా హీరోలు ఇండస్ట్రీని పట్టుకుని వేలాడుతూనే ఉంటారు. కానీ హీరోయిన్ల విషయంలో మాత్రం అలా జరగదు. హిట్లు వచ్చినంత వరకే వాళ్లకి స్టార్‌డమ్. ఒక్క ఫ్లాప్ వచ్చిందంటే ఐరన్‌లెగ్ ముద్ర వేసేసి ఛాన్సులు ఇవ్వడానికే జంకుతారు. ప్రస్తుతం బుట్టబొమ్మ పూజా హెగ్డే పరిస్థితి అలాగే ఉంది. మోడలింగ్ నుంచి సినిమాల్లోకి వచ్చిన పూజా 2014లో 'ముకుంద', 'ఒక లైలా కోసం' చిత్రాలతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలినాళ్లలో వరుస ఫ్లాపులతో సతమతమైనా ఆ తర్వాత దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, గద్దలకొండ గణేష్, అల వైకుంఠపురములో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రాలతో వరుస హిట్లు కొట్టి స్టార్ హీరోయిన్ అయిపోయింది. అదే ఊపులో ప్రభాస్‌తో 'రాధేశ్యామ్', రామ్‌చరణ్‌తో 'ఆచార్య' తమిళంలో విజయ్ సరసన 'బీస్ట్' చిత్రాలు చేయగా అన్నీ డిజాస్టర్లుగా నిలిచాయి. దీంతో పూజాపై ఐరన్ లెగ్ ముద్ర పడిపోయింది. ఆమెతో సినిమా చేసేందుకు నిర్మాతలు వెనుకాడారు. రూటు మార్చి బాలీవుడ్‌కి వెళ్లినా అక్కడా నిరాశ ఎదురైంది. ప్రేక్షకులు ఆమె అందాల్ని ఆస్వాదించారు గానీ సినిమాలని మాత్రం పట్టించుకోలేదు. దీంతో కొంత బ్రేక్ తర్వాత తనకు లైఫ్ ఇచ్చిన సౌత్‌పైనే కన్నేసింది. సూర్య సరసన 'రెట్రో'లో ఛాన్స్ కొట్టేయడంతో తన కెరీర్ మళ్లీ పుంజుకుంటుందని ఊహించుకుంది. ఆ సినిమా తేడా కొట్టేయడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. 'కూలీ'లో మోనికా అంటూ స్టెప్పులతో ఓ ఊపు ఊపేసింది. ఈ సాంగ్ యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లోకి రావడంతో అవకాశాలు పెరుగుతాయని ఆశలు పెట్టుకుంది. అయితే 'కూలీ' థియేటర్లలో మెప్పించలేకపోవడంతో పూజాకి నిరాశే ఎదురైంది.


ఏదొకటి చేసి మళ్లీ అవకాశాలు దక్కించుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేసిన పూజా హెగ్డేకి ఊహించని అవకాశం వచ్చింది. దుల్కర్ సల్మాన్ హీరోగా రవి నేలకుడితి అనే కొత్త దర్శకుడి తెరకెక్కిస్తోన్న చిత్రంలో ఆమెకు ఛాన్స్ వచ్చింది. దీంతో తెలుగులో ఎలాగైనా మళ్లీ పాగా వేయాలని భారీ ఆశలే పెట్టుకుంది. అయితే తాజాగా వినిపిస్తోన్న టాక్ ప్రకారం ఈ మూవీలో పూజా నటించడం లేదట. ప్రాజెక్టు నుంచి తానే తప్పుకుందా.. లేక మేకర్స్ తీసేశారా అన్నది క్లారిటీ లేకపోయినా ఈ పరిణామం పూజాకి పెద్ద దెబ్బేనని చెప్పొచ్చు. పూజా హెగ్డే ప్లేస్‌లో శ్రుతిహాసన్‌ని తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే పూజా బ్యాడ్‌లక్ కంటిన్యూ అవుతున్నట్లేనని చెప్పొచ్చు. ప్రస్తుతం ఆమె పరిస్థితిని చూసి కొందరైతే హాయిగా పెళ్లి చేసుకుని ఎంజాయ్ చేయాలని ఆమెకు ఉచిత సలహాలు ఇస్తున్నారు.

# ఇండియాలోనే ఫస్ట్ హీరోగా..



టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయన చోటు దక్కించుకున్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో ఈ పురస్కారానికి ఎంపికైన తొలి నటుడిగా బాలయ్య నిలిచారు. 50 ఏళ్లకుపైగా సినీ ప్రస్థానం సాగిస్తున్నందుకుగానూ ఆయన ఈ అవార్డు వరించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఆగస్టు 30న బాలకృష్ణను సత్కరించనున్నారు.

# అడ్వాన్స్ బుకింగ్స్... ఎప్పటి నుంచంటే!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ ఓజీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'హరిహర వీరమల్లు' నిరాశ కలిగించిన నేపథ్యంలో ఈ సినిమా కోసం పవర్ స్టార్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఆగస్టు 29 నుంచి యూఎస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయని, సెప్టెంబర్ 24న ప్రీమియర్ షోలు జరుగుతాయని అమెరికా డిస్ట్రిబ్యూటర్ ప్రత్యంగిరా సినిమాస్ ప్రకటించింది. ఇదే విషయాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ స్పష్టం చేసింది. దీంతో రిలీజ్‌పై మరోసారి క్లారిటీ వచ్చింది.

ఇటీవలే 'హరిహర వీరమల్లు ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ . అయితే ఆ చిత్రం ఆశించిన విజయం సాధించకపోవడంతో ఆయన అభిమానులు ఫీలయ్యారు. అయితే అభిమానుల్ని అలరించేందుకు పవన్ మరో చిత్రంలో సిద్ధమవుతున్నారు. సుజిత్ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మిస్తోన్న 'ఓజీ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో పవన్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ సినిమాపై అంచనాల్ని భారీగా పెంచేశాయి. అయితే సినిమా షూటింగ్ కాస్త పెండింగ్ ఉండటం వల్ల 'ఓజీ' రిలీజ్ వాయిదా పడనుందంటూ వార్తలొస్తుండగా మేకర్స్ వాటిని ఖండిస్తున్నారు. తాజాగా వచ్చిన అప్‌డేట్ ప్రకారం 'ఓజీ' సెప్టెంబర్ 25న రిలీజ్ కావడం ఖాయమైంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 29వ తేదీ నుంచి ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఈ చిత్రాన్ని ఓవర్సీస్‌లో ప్రత్యంగిరా సినిమాస్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే అంటే సెప్టెంబర్ 24నే ప్రీమియర్ షోలు వేయనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది.

# రూ.100 కోట్ల డీల్..

ఎలాంటి అంచనాలు లేకుండా పాన్ ఇండియా రేంజులో బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టింది 'కాంతార' మూవీ. కన్నడ నేటివిటీతో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగుతో పాటు నార్త్‌లోనూ హవా చూపించింది. నిర్మాతలకు పదిరెట్ల లాభాన్ని తెచ్చిపెట్టింది. ఈ మూవీలో హీరోగా నటించిన రిషబ్‌శెట్టి నటనతోనే కాకుండా దర్శకుడిగా టేకింగ్‌తోనూ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాడు. ఆ చిత్రంలో నటనకు గాను జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు సైతం అందుకున్నాడు. ఈ నేపథ్యంలోనే ఈచిత్రానికి రెండో భాగం ఎప్పుడెప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ' కాంతార చాప్టర్ 1 'ని తెరకెక్కించాడు రిషబ్‌శెట్టి. ఇందులో 'కాంతార' కథకి ముందు ఏం జరిగిందో చూపించనున్నారు.



అక్టోబర్ 2న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి థియేట్రికల్ రైట్స్‌కి సంబంధించి ఓ వార్త ఇప్పుడు హల్‌చల్ చేస్తోంది. 'కాంతార' చిత్రాన్ని గీతా ఫిలింస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ కింద అల్లు అరవింద్ కేవలం రూ.2 కోట్లకు తెలుగు హక్కులు పొందారు. అయితే ఈ చిత్రం సుమారు రూ.30 కోట్లకు పైగా గ్రాస్, 15 కోట్లకు పైగా నెట్ వసూలు చేసింది. దీంతో అల్లు అరవింద్ సుమారు ఐదు రెట్లకు పైగా లాభాలు చవిచూశారు. ఇప్పుడు 'కాంతార చాప్టర్ 1'పై భారీ అంచనాలు ఉండటంతో ఈసారి మేకర్స్ భారీగా డిమాండ్ చేస్తున్నారట. తెలుగు థియేట్రికల్ రైట్స్ కోసం ఏకంగా రూ.100 కోట్లు డిమాండ్ చేస్తున్నారట. అయితే ఆ మొత్తం మరీ ఎక్కువని తెలుగు డిస్ట్రిబ్యూటర్లు అనుకుంటున్నారు. అయితే ఇది నిజమేనా.. లేక మార్కెటింగ్ హైపా అన్నది తెలియాల్సి ఉంది. ఇటీవల 'కూలీ' తెలుగు థియేట్రికల్ రైట్స్‌ని ఏషియన్ సురేష్ పాటు దిల్ రాజు భాగస్వామ్యంగా రూ.44 కోట్లతో పాటు జీఎస్టీ చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ఇక 'వార్ 2' హక్కుల్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సూర్యదేవర నాగవంశీ రూ.80 కోట్లకు పైగా కొనుగోలు చేశారు.

# సూటిగా చెప్పా అందుకే ఈ విజయం..

దేవా కట్టా , కిరణ్ జే కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన 'మయసభ' దేశవ్యాప్తంగా ఓటీటీ ప్రేక్షకులని అలరిస్తోంది. భాషా సరిహద్దుల్ని చెరిపేస్తూ అన్ని ప్రాంతాల ప్రేక్షకులను అలరిస్తోన్న ఈ వెబ్ సిరీస్ ఇప్పటికే 2.8 మిలియన్ల వ్యూస్‌తో పాన్ ఇండియా వైడ్‌గా సంచలనం సృష్టించింది. ఈ సిరీస్ 'ఓర్‌మ్యాక్ మీడియా లిస్ట్'లో టాప్ 3లో నిలవడంపై దర్శకుడు దేవా కట్టా తాజాగా స్పందించారు. "మయసభ' ఈ ఘనత సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. దర్శకుడిగా నేను ఎదిగానని అనిపిస్తోంది. నేను చెప్పాలనుకున్న అన్ని విషయాలను ఈ వెబ్ సిరీస్ ద్వారా నిజాయతీగా చెప్పగలిగాను అనిపించింది. నేను దర్శకత్వం వహించిన 'ప్రస్థానం' మూవీ సమయంలో బ్లాక్‌బస్టర్ ఫీలింగ్ కలిగింది. మళ్లీ ఇన్నాళ్లకు 'మయసభ' ద్వారా అలాంటి ఫీలింగ్ కలుగుతోంది. దీన్ని ముందుగా వెబ్ సిరీస్‌గా తీయాలనుకోలేదు. 'గాడ్ ఫాదర్‌లా మూడు పార్టులు తీయాలనుకున్నాం. ఇద్దరు చురుకైన యువకులు తమ జీవితాన్ని ఎలా ప్రారంభించారు?.. ఎలా ఎదిగారు? అన్నది మొదటి పార్టులో, వారిద్దరు శత్రువులుగా ఎలా మారారు అన్నది రెండో పార్టులో, ఒకరిని మరొకరు నాశనం చేసేందుకు ఎలాంటి ఎత్తులు వేశారన్నది మూడో పార్టులో చూపించాలనుకున్నాం. కానీ మూడు పార్టులను రెండుగా కుదించడానికి ప్రయత్నిం చాను.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,